ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

శుక్ర వారం, మార్చి 11 , 2011

పధ్నాల్గవ సమావేశము, సంపుటము III, నంబరు. 3

వికృతి నామ సం. ఫాల్గుణ శు. 6

**FRIDAY, THE 11TH MARCH, 2011**

**FOURTEENTH SESSION, VOLUME III, NO.3**

**20 PHALGUNA, 1932 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | ః | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | ః | శ్రీ మహ మ్మద్ జానీ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | ః | శ్రీ గిడుగు రుద్రరాజు |
| | | శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి |
| | | శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి |
| | | శ్రీ చుక్కా రామయ్య |
| **కార్యదర్శి** | ః | డా. ఎస్. రాజ సదారామ్ |
| **అదనపు కార్యదర్శి** | | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| **ఉప కార్యదర్శులు** | ః | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ప్రత్యేక అధికారి** | : | శ్రీ ఎ. రామిరెడ్డి |
| **సహాయ కార్యదర్శులు** | ః | శ్రీ మహమ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| | | శ్రీమతి బి. నరసమ్మ |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ ఎం.వి.యస్. బాపిరాజు |
| | | శ్రీ జె. రామలింగేశ్వర రావు |
| | | శ్రీ ఎల్. తిరుమల రావు |
| | | శ్రీ కలవచెర్ల వెంకటేశ్వర రావు |
| | | శ్రీ ఎమ్. విజయరాజు |
| | | శ్రీ హెచ్.ఎ. షఫీ |
| | | శ్రీ వి. రమేష్ కుమార్ |
| **చీఫ్ మార్షల్** | ః | శ్రీ సిహెచ్.వి. చెట్టి |
| **చీఫ్ రిపోర్టర్** | ః | శ్రీమతి పోరంకి శివదీక్ష |

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు**

**అధికార నివేదిక**

**శుక్ర వారం, మార్చి 11, 2011**

**విషయ సూచిక**

1. సభా కార్యక్రమం ః

    విషయం :

        వాయిదా తీర్మానాల అనుమతి గురించి.

2. పిటీషన్స్

3. 10-03-2011 న మిలీనియం మార్చ్ సందర్భంగా హైదరాబాద్ నగరంలోని ట్యాంక్‌బండ్‌పైన ఏర్పాటు చేసిన విగ్రహాల ధ్వంసం గురించి

4. సభా సమక్షంలో ఉంచిన పత్రాలు ః

5. విజ్ఞప్తి.

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు
## 2011, మార్చి 11వ తేది, శుక్రవారం
## పధ్నాల్గవ సమావేశపు పదిహేనవ రోజు

**(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఛైర్మెన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

* * *

*( సభ సమావేశమవగానే ప్రతిపక్ష సభ్యులు తమ వాయిదా తీర్మానాలను చర్చకు చేపట్టవలసిందిగా కోరుతూ తమ తమ స్థానాలలో లేచి నిలుచున్నారు. )*

*******

(ట్యాంకుబండ్ పై ప్రతిష్టించబడి, తెలుగు సంస్కృతికి సంబంధించిన మహనీయుల విగ్రహాలు ధ్వంసమైనందుకుగాను, నిరసనగా పలువురు ప్రతిపక్ష సభ్యులు మరియు పాలకపక్షానికి సంబంధించిన సభ్యులు నల్ల బ్యాడ్జీలు ధరించారు.)

శ్రీ దాడి వీరభద్రరావు (విశాఖపట్టణం) ః సార్, ట్యాంకు బండ్ మీద జరిగిన సంఘటన విషయంలో తెలుగు జాతిని, ఆంధ్రుల సంస్కృతిని ప్రతిబింబించే విగ్రహాలను ధ్వంసం చేయడం పట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజలే కాకుండా ఇతర ప్రాంతాలలో ఉన్నటువంటి ఆంధ్రులు అంతా బాధపడే సన్నివేశమిది. దీని మీద ఇప్పుడే రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటన చేయవలసిన అవసరమున్నది. ఇటువంటి సంఘటన జరగడానికి రాష్ట్రప్రభుత్వం యొక్క వైఫల్యమే కారణమని మేము భావిస్తున్నాము. దీని గురించి మంత్రిగారు ప్రకటన చేయాలని, అంతవరకూ దీనిమీద చర్చ జరగాలని కోరుతున్నాము. ఇది కేవలం ప్రభుత్వం తాలూకు వైఫల్యం వల్ల ఆఖరి క్షణంలో పోలీసులు అక్కడ లేనటువంటి పరిస్థితి ఉన్నది. అక్కడ ఇటు 25మంది, అటు25మంది పోలీసులు మాత్రమే ఉన్నారు. మరి కేంద్రం నుండి వేలాది పోలీసు బలగాలను తెప్పించారు. కొన్ని వందల కోట్ల రూపాయలు వీరిమీద ఖర్చు పెడుతున్నారు. వాళ్లంతా ఏమైపోయారు? మీడియా వాన్, పోలీసు వ్యాన్‌ను ధ్వంసం చేశారు. మీడియాకు సంబంధించిన వీడియో కెమేరాలను ధ్వంసం చేశారు. పూర్తిగా ప్రభుత్వం తాలూకు కంట్రోల్ లేనటువంటి పరిస్థితి అక్కడ కనిపించడం జరిగింది. ఇది ఎవరూ హర్షించే పని కాదు. దీని మీద ప్రభుత్వం ఒక ప్రకటన చేయవలసిన అవసరం ఉన్నది, హోం మినిస్టరు గారిని రప్పించవలసిందిగా, అంతవరకూ సభను వాయిదా వేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు (ఖమ్మం) ః అధ్యక్షా, నేను నిన్న మిలీయన్ మార్చిపై చర్చిద్దామని అడ్జర్న్ మెంట్ మోషన్ ఇచ్చాము. అయితే దానిని చర్చిద్దామంటే తమరు అవసరం లేదని అభిప్రాయపడ్డారు, అంగీకరించలేదు. నిన్ననే దీనిపై కొద్దిగా చర్చించి ఉంటే ప్రభుత్వం ఇంతకంటే మెరుగ్గా తగు చర్యలేమైనా తీసుకుని ఉండేదేమో. అయితే, నిన్న జరగవలసినది అంతా జరిగిపోయింది. ఆంధ్రదేశంలో ఉన్న తెలుగు ప్రజల యొక్క ప్రయోజనాలు దెబ్బతిన్నాయనేది నా అభిప్రాయం. ఏ ప్రాంతంలో ఉన్నా, ఏ విశ్వాసంతో ఉన్నా, ఏ పొలిటికల్ పార్టీకి చెంది ఉన్నా తెలుగు ప్రజల మధ్య ఐక్యత ఉండాలనుకునే వాళ్లలో నేను ఒకడిని. అందరూ

పోలీసు రక్షణ ఉంటుందని భావించారు. మొత్తం హైదరాబాదులోని బారికేడ్స్ గురించి చూసినట్లయితే ఎన్ని లారీల బారికేడ్స్, ఎంత ఐరన్ వాడారో తెలుస్తోంది. ముళ్లకంచెలు పెట్టారు but, they could not protect. స్వర్గీయ ఎన్.టి. రామారావు గారు ట్యాంకుబండ్‌పైన చారిత్రక విగ్రహాలను పెట్టారు. నేడు అవి ధ్వంసం అయ్యాయి. ట్యాంకుబండ్ పై మొత్తం 12 విగ్రహాలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. ఇది బాధాకరమైనది, ఖండించతగిన అంశం. సరే, పాల్గొనడానికి మధుయాష్కీ. తదితరులు వస్తే వారిపైన కూడా దాడి జరిగింది. ఎవరు చేశారు? దీనిని ఎవరికో ఆపాదిస్తున్నారు. ఎవరు ఎవరి కంట్రోల్‌లో ఉన్నారు? వీళ్లందరినీ అరెస్ట్ చేసి వేరే వేరే ప్రాంతాలలో పెట్టారు. అసలు ఈ మిలియన్ మార్చ్‌కి సంబంధించి పర్మిషన్ ఇచ్చి స్వేచ్ఛగా నడిపించకుండా అడ్డంకులు పెట్టి, నిషేధించి అల్టిమేట్‌గా కాపాడలేకపోయారు. కొన్ని వేలమంది వస్తేనే కాపాడలేకపోయారు. What happened to this Government. డిసిపి గారు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నామని చెబుతున్నారు. స్పెషల్ టీంలను ఏర్పాటు చేశామని చెబుతున్నారు. స్పెషల్ టీం లను ఏర్పాటు చేస్తే ఈ విధంగా ఎందుకు జరిగిందండీ? విగ్రహాలను ధ్వంసం చెయ్యనివ్వకుండా ఎందుకు అడ్డుకోలేదండీ? ఇదేమీ యాదృచ్ఛికంగా జరిగిన సంఘటన కాదు. పలుగులు, పారలు, ఆయుధాలు ఉంటే తప్ప పగిలేవి కావు. నేను చెప్పగలిగేదేమంటే ఇది కావాలని కొంతమంది చేసిన కుట్ర. దాడులను ఖండించవలసిందే. నిష్క్రియాపరత్వంతో పగలగొడుతుంటే చూస్తున్నటువంటి వ్యవహారం సరైనది కాదు. బాబ్రీ మసీదు విషయంలో కూడా ఇదే విధంగా జరిగింది. Now, the same thing is happened even in the Tank Bund.

ఉ.10.10

అందుకని, ఈ నిష్క్రియాపరత్వంతో ప్రభుత్వ వైఫల్యం, కొంతమందికి దెబ్బలు తగిలాయి, విగ్రహాలు పాడైపోయినాయి. దీనిని ఉపయోగించి, ప్రక్కదారి పట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. అంతేగాకుండా, ఇది ఎవరికో అంటగట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇలా వద్దండీ, ఇందులో ఎవరు చేసినా, ఖండించవలసిందే. Whoever it may be, they must be punished, if the Government have guts. మీ ద్వారా నేను కోరేదేమిటంటే, ఈ సంఘటనకు సంబంధించి చర్చకు అనుమతించినట్లయితే, నాకు తెలిసిన అంశాలను కూడా మీ ద్వారా చెప్పడానికి ప్రయత్నం చేస్తాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు (నల్గొండ) : అధ్యక్షా, నిన్న జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమైనది. ఎందుకంటే, విగ్రహాలను కూలగొట్టడం, వ్యక్తుల పైనా, మీడియా పైనా దాడి చేయడం, ఇలాంటి విధ్వంసకర సంఘటనలు ఏ ఉద్యమాలకు అయినా మంచిది కాదు. ఉద్యమాలు శాంతియుతంగా చేసుకోవడానికి ప్రయత్నం చేయాలి తప్ప, ఇలాంటి సంఘటనల వల్ల ఉద్యమాలకే కళంకం రావడానికి అవకాశం ఉంది. అందుకని, ఈ సంఘటనను నేను ఖండిస్తున్నాను. అదే సందర్భంలో ఈ సంఘటనలన్నింటికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి బాధ్యత తీసుకోవలసిన అవసరం ఉంది. ఎందుకంటే, శ్రీకృష్ణ కమిటీ రిపోర్టు ఇచ్చిన తరువాత దాని మీద త్వరితగతిన సమస్య పరిష్కరించబడితే, ఈ సమస్యలు పరిష్కారమయ్యేవి. కానీ, దానిని మరింతగా నాన్చి, తెలుగు ప్రజల మధ్యన సామరస్యాన్ని, మనోభావాలను దెబ్బతీసే విధంగా, వ్యవహరిస్తే, మరిన్ని సంఘటనలు పునరావృతమయ్యే ప్రమాదం ఉంది. అందుకని, సమస్యను పరిష్కరించకుండా, నాన్చడం వలన ఈ రాష్ట్రంలో ప్రజలు, విద్యార్థుల పైన రోజూ లాఠీచార్జీలు, భాష్పవాయు ప్రయోగాలు, రబ్బరు బుల్లెట్లు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. నిన్న మిలీనియం మార్చ్ విషయంలో, ఆ కార్యక్రమం పెట్టుకుంటే, మొత్తం తెలంగాణా జిల్లాలో పోలీసు బలగాలను దించారు. ఎక్కడికక్కడ బారికేడ్లు పెట్టారు. అంత నిర్భంధం అవసరమా సార్? ఇది ఉద్యమాన్ని అణచివేసే పద్ధతిలో...

మిస్టర్ ఛైర్మన్ ః ప్రాణ నష్టమో, ఆస్థి నష్టమో ఉన్నప్పుడు...

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అంత నిర్బంధాన్ని పెట్టి, ఉద్యమాన్ని అణచివేయడం ద్వారా సమస్య పరిష్కారమవుతుందా?

MR. CHAIRMAN : You have not mentioned that is why I am telling. I will totally agree with this. Other aspects are also there. డిస్కషన్ దీని మీద లేదు.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః రాజకీయ పార్టీలు కూడా ద్వంద్వ వైఖరిని విడనాడాలి సార్. ఒక స్పష్టమైన వైఖరితో సమస్య పరిష్కారమయితే, ఈ సమస్యలు కూడా పరిష్కారం కావడానికి ఆస్కారం ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సంఘటనలకు బాధ్యత వహించవలసిన అవసరం ఉంది. ఈ సమస్యకు పరిష్కారం చేయాలి. ఈ సమస్యకు పరిష్కారం కాకుండా, ఇంకొక రకంగా ఆలోచిస్తే, మంచిది కాదని నా అభిప్రాయం. ఏదేమైనప్పటికీ జరిగిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ ః ఇంతవరకూ ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చినవారికి ముఖ్యమైన అంశాన్ని మెన్షన్ చేయమన్నాను. మరి ఇప్పుడు చర్చకు అనుమతిస్తే...

(అంతరాయం)

శ్రీ రుద్రరాజు పద్మరాజు ః అధ్యక్షా, తెలుగు జాతికి అత్యంత అవమానం జరిగింది ...

శ్రీ దాడి వీరభద్ర రావు ః సార్, నిజమైన అడ్జర్న్‌మెంట్ మోషన్‌లో రూల్స్‌ను క్లియర్‌గా, hundred percent abstract చేస్తున్నటువంటి అడ్జర్న్‌మెంట్ మోషన్. ఇది latest occurrence. రాష్ట్రం ఆందోళన చెందేటటువంటి పరిస్థితి ఉన్నది ...

MR. CHAIRMAN : That is the reason why I have given enough time.

శ్రీ దాడి వీరభద్ర రావు ః సార్, అందుకని చర్చించడానికి అవకాశం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను అలౌ చెయ్యండి. సార్, ఒక రికార్డును ఎస్టాబ్లిష్ చెయ్యండి. దీనిపై ఒక అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను అలౌ చేసి, చర్చకు అవకాశం ఇవ్వండి. దీనికి సంబంధించి మంత్రిగారిని కూడా రప్పించండి, దీనికి ఒక రాజకీయ కన్‌క్లూజన్‌ను మన కౌన్సిల్ ఇవ్వగలిగితే చాలా బావుంటుంది.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి ః విగ్రహాల పైనే కాకుండా, మీడియా పైన కూడా దాడి జరిగింది కాబట్టి...

మిస్టర్ ఛైర్మన్ ః మాట్లాడుదురు గానీ, ఒక్క నిముషం నిదానించండి...

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు (పాతపట్నం) ః అధ్యక్షా, నిన్న ట్యాంకుబండుపైన జరిగిన సంఘటన చాలా బాధాకరం, దురదృష్టకరం. గౌరవ సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలతో ఈ ప్రభుత్వం కూడా పూర్తిగా ఏకీభవిస్తున్నది. అయితే, మా మనవి ఏమిటంటే, హోం మినిస్టరు గారు వచ్చి, నిన్న జరిగిన సంఘటనపై

సుదీర్ఘమైన స్టేట్‌మెంట్‌ను ఇవ్వడం జరుగుతుంది. తరువాత సభ్యులు కనుక సంతృప్తి చెందకపోతే, దాని పైన they can raise the questions.

శ్రీ దాడి వీరభద్ర రావు : సార్, మంత్రిగారు వచ్చే వరకు సభను అడ్జర్న్ చేయవలసిందిగా కోరుతున్నాము, ఎందుకంటే ఇది అందరూ చర్చించాల్సిన అంశం. గతంలో ఈ విగ్రహాలను ఎన్.టి.రామారావుగారు పెట్టేటప్పుడు ఎటువంటి శ్రమను తీసుకున్నారో, దాని తాలూకు ఫలితాలు ఏమయ్యాయనేటటువంటిది అందరూ చర్చించాల్సిన విషయం సార్, దయచేసి మంత్రిగారు వచ్చే వరకూ సభను అడ్జర్న్ చేయవలసిందే. మంత్రిగారు వచ్చిన తరువాత చర్చిద్దాము. అంతేకాదు, ఇది ఇక్కడితో ఆగిపోయే పరిస్థితి రాష్ట్రంలో ఎక్కడా కనపడడం లేదు, ఇది ఇలాగే కొనసాగే పరిస్థితి కూడా కన్పిస్తోంది so, the Law and Order ఉండడం లేదు. అంతేకాదు, ప్రతి వారికీ ఇది ఒక threat లాగా ఉంది. హైదరాబాదులో ఉన్నవారందరికీ ఇది ఒక త్రెట్‌లాగా వచ్చే పరిస్థితి ఉంది. ఇక్కడే ట్యాంకుబండులో ఉన్న విగ్రహాలను పరిరక్షించలేని పరిస్థితులను చూస్తే, ప్రైవేటు ఆస్థులకు సంబంధించిన రక్షణ ఎక్కడ ఉందని, ప్రజలు భయపడే పరిస్థితులు ఈనాడు ఉన్నాయి, అందుకని దీనిమీద మనం చర్చించాలి, ఒక సమాధానం చెప్పాలి.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (గుంటూరు) : అధ్యక్షా, అందరికీ మాట్లాడడానికి తలా రెండు నిముషాలు సమయం ఇవ్వండి...

మిస్టర్ ఛైర్మన్ : మిగతా వాటికి సంబంధించి మనం ఒక నిర్ణయం ....

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : మాకు చాలా బాధగా ఉంది సార్, చెప్పనివ్వండి...

మిస్టర్ ఛైర్మన్ : జాతికి సంబంధించి అందరికీ బాధగా ఉంది. అందరం మాట్లాడదాం, మినిస్టరు గారు వస్తామన్నారు...

శ్రీమతి మసాల పద్మజ : ఈ లోపు మమ్మల్ని మాట్లాడనివ్వండి సార్...

శ్రీ రుద్రరాజు పద్మరాజు (తూర్పుగోదావరి) : తెలుగుజాతి వికాసానికి, మహనీయులు చేసిన కృషికి, ఈ విధంగా ధ్వంసం చేయడం, అత్యంత దారుణం అని చెప్పి ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నాను. ఇది ప్రతి తెలుగువాడికి బాధాకరమైన సంఘటన. దీనిని ప్రతి తెలుగు వాళ్లు ఖండిస్తున్నారు...

(అంతరాయం)

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా, భారతదేశమే సిగ్గుపడే విధంగా ఉంది... పత్రికల మీదా, మీడియా మీద...

శ్రీ రుద్రరాజు పద్మరాజు : అధ్యక్షా, నిన్న జరిగిన సంఘటనకు సంబంధించి దారుణానికి పాల్పడిన వాళ్లు ఏ పార్టీకి సంబంధించిన వారైనా సరే, ఏ ప్రాంతానికి సంబంధించిన వారైనా సరే, తరతమ భేదాలు లేకుండా శిక్షించవలసిన అవసరం ఉంది....

(అంతరాయం)

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా ఈ సంఘటనను అందరూ ఖండించాలి... మన భారతదేశం కన్న బిడ్డలు, మన జాతి రత్నాలు ...

(అంతరాయం)

MR. CHAIRMAN : Now, the House is adjourned for 15 minutes.

(The House then adjourned at 10-17 a.m.)

మ.12.00

( సభ తిరిగి మధ్యాహ్నం 12.01 గంటలకు సమావేశమైనది )
( గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు )

MR. CHAIRMAN: All the questions are postponed. Now, we will take-up Petitions.

<u>పి టి ష న్స్</u>

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, మెడ్విన్ నర్సింగ్ కాలేజ్, హైదరాబాదులోని చిరాగ్ ఆలీ లేన్‌లో వుంది. అక్కడ 2006-10 విద్యా సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులకు ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇప్పించడం గురించి మీకు పిటిషన్ పంపుతున్నాను. వారికి ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వాలంటే రూ.75000 అయినా ఇవ్వండి, లేకపోతే 2 సంవత్సరాలైనా ఇక్కడ ఉద్యోగం చేయండని చెబుతున్నారు. మొత్తం 30 మంది విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు. వారికి ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఆటంకపరుస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకుని వారి చేత ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇప్పించమని కోరుతున్నారు.

( పిటిషన్ పంపారు )

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర రావు( హైదరాబాద్ ) : సర్, యూనివర్సిటీలో చాలా మంది విద్యార్థులు స్కాలర్‌షిప్‌లకొరకు, అక్కడ అకామడేషన్ ఫెసిలిటీకి, మెస్ ఛార్జెస్ కోసం, ఒక డిగ్రీ తరువాత ఇంకొక డిగ్రీ చేస్తూ, 15, 20 సంవత్సరాల నుంచి అక్కడే వుంటున్నారు. ఈ పిటిషన్ ద్వారా తమను కోరేది ఏమిటంటే, డిగ్రీకి ఒక స్కాలర్‌షిప్, పి.జి.కి ఒక స్కాలర్‌షిప్ ఇస్తే బాగుంటుందని నా ఉద్దేశ్యం .

( పిటిషన్ పంపారు )

MR. CHAIRMAN: Now, the statement on the incident of 10.03.2011 by the Minister for Forest, Environment, Science & Technology, on behalf of the Minister for Home.

**<u>10-03-2011 తేదీన హైదరాబాదులో తెలంగాణ రాజకీయ సంయుక్త కార్యాచరణ కమిటీ నిర్వహించిన ' మిలియన్ మార్చ్ ' కార్యక్రమం సందర్భంగా చోటు చేసుకున్న సంఘటనపై ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్‌లో గౌరవ హోంశాఖ మంత్రి గారి వివరణ :</u>**

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు( హోం మంత్రిగారి తరఫున ) : తెలంగాణ జెఏసి, ఇతర ప్రతిపక్ష పార్టీలు 10-03-2011 తేదీన ' మిలీనియం మార్చ్ 'కు పిలుపునిచ్చాయి. తెలంగాణ జిల్లాలు, హైదరాబాదు, సైబరాబాద్ నుండి ప్రజలను రోడ్ల మీదకు రమ్మని కోరి, అక్కడే రోడ్లపై వంటావార్పు, ఇతర కార్యకలాపాలను చేపట్టాలని, తద్వారా హైదరాబాదు నగరంలో సాధారణ జన జీవనం స్తంభింపచేయాలని

నిర్వాహకులు మొదట కార్యక్రమాన్ని ప్రకటించారు. తరువాత ఈ కార్యక్రమాన్ని ట్యాంక్ బండ్‌పై ర్యాలీలు, ధర్నాగా మార్చడం జరిగింది. తెలంగాణ జిల్లాల నుండి ప్రజలను హబ్సిగూడ, నిజాం కళాశాల, జూబ్లీ బస్‌స్టాండ్, నెక్లెస్ రోడ్డు రోటరీ వద్ద గుమిగూడాలని నిర్వాహకులు సూచించారు. అక్కడ గుమిగూడిన తరువాత, ఉస్మానియా విశ్వవిద్యాలయం, నిజాం కళాశాల నుండి విద్యార్థులు, న్యాయవాదులతోపాటుగా ఈ బృందాలు ట్యాంక్‌బండ్ వైపు ర్యాలీగా కదలాలని సూచించడం జరిగింది.

దీనికి అనుగుణంగా, అన్ని తెలంగాణ జిల్లాలలోను, రెండు కమీషనరేట్లలోను సాధ్యమైనంత ఎక్కువ మందిని సమీకరించాలనే సూచనలతో నిర్వహణ కమిటీలను ఏర్పాటు చేసుకొన్నారు.

ఈ కార్యక్రమాన్ని గురించి వార్తా పత్రికలలో ప్రచురించిన కథనాలకు స్పందిస్తూ, శాసన సభ సమావేశాలు జరుగుతున్నందున, అట్టి ర్యాలీలకు, ధర్నాలకు అనుమతిని ఇవ్వలేమని, సిఆర్‌పిసిలోని 144వ సెక్షన్ అమలులో వున్నదని హైదరాబాదు పోలీసు కమీషనర్ మీడియాలో ప్రకటించారు. హైదరాబాదు సిటీ పోలీసు చట్టం క్రింద రెగ్యులేటరీ ఆదేశాలు కూడా జారీ చేసారు.

జూబ్లీ బస్ స్టేషను, బాగ్ లింగంపల్లి నుండి ర్యాలీలు ట్యాంక్‌బండ్‌పై చేరుకుని ధర్నాని నిర్వహించడమవుతుందని, దీనిని సమాచారం కోసం హైదరాబాదు పోలీసు కమీషనర్‌కు తెలంగాణా సంయుక్త కార్యాచరణ కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ ఎం.కోదండరాం ఒక లేఖను పంపారు.

నగరంలోని ముఖ్యమైన రోడ్లు, ప్రధాన ప్రాంతాలలో ర్యాలీలు, ధర్నాల వల్ల జన జీవనం అస్తవ్యస్తమవుతుందని, గౌరవ హైకోర్టు పరిశీలనల దృష్ట్యా, అటువంటి ర్యాలీలు, ధర్నాలకు అనుమతిని ఇవ్వలేమని సరిగ్గా మరుసటి రోజున లిఖితపూర్వకంగా నిర్వాహకులకు హైదరాబాదు పోలీసు కమీషనర్ తెలియజేసారు. శాంతిభద్రతలను నిర్వహించడానికి నగర పోలీసులు, అలాగే తెలంగాణ జిల్లాలలోని జిల్లా పోలీసులు విస్తృత నివారక చర్యలు చేపట్టారు.

ఇంటర్మీడియట్, సిబిఎస్ఇ, ఐఎస్‌సి పరీక్షలు 10-03-2011 తేదీన ఉదయం 8.00 నుండి 11.00 వరకు, ఉదయం 10.00 నుండి 1.00 వరకూ మధ్యాహ్నం 2.00 నుండి 5.00 వరకు నగర వ్యాప్తంగా అనేక పాఠశాలలు, కళాశాలలలో జరుగవలసి వున్నందున విద్యార్థులు వారి పరీక్షా కేంద్రాలకు సురక్షితంగా చేరుకోవడం కోసం విస్తృత బందోబస్తు ఏర్పాట్లను చేయడమైంది. సిబిఎస్ఇ, ఐఎస్‌సి పరీక్షలతో సహా, పరీక్షా నిర్వాహకులతోను, విద్యాశాఖతోను సమావేశాలను నిర్వహించడమయింది.

జిల్లా పోలీసు, సైబరాబాదు పోలీసులు నగరంలోకి వచ్చే ఆందోళనకారులను అన్ని ప్రవేశ పాయింట్ల వద్ద చెక్ పోస్టులను ఏర్పాటు చేసి నిరోధించడం జరిగింది. నగరంలోకి ప్రవేశించకుండా అనేకమంది ఆందోళనకారులను నిలుపు చేయడం జరిగింది. ఆందోళనకారులు నగరంలో విస్తృతమైన హింసకు పాల్పడతారనే సమాచారం వుండడంతో, ముందస్తు అరెస్టులను చేయడం జరిగింది.

శాసన సభ, శాసన పరిషత్ సమావేశాలు జరుగుతున్నందున, సచివాలయం, రాజ్‌భవన్, ఇతర కీలక సంస్థలకు సమర్థవంతమైన రక్షణను ఇవ్వడం కోసం ప్రధాన ప్రాంతం చుట్టూరా ట్రాఫిక్‌ను పరిమితం చేయడ మయింది.

విద్యార్థులందరూ పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకొని, పరీక్షలను విజయవంతంగా పూర్తి చేయగలిగారు.

సుమారు మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో, కొన్ని వెలుపలి శక్తులతోపాటు ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి బయటకు వచ్చి ట్యాంక్‌బండ్ వైపు ర్యాలీగా వెళ్లడానికి మూడు సార్లు గట్టి ప్రయత్నం చేసారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం గేటు పూర్తిగా ధ్వంసమయింది. అక్కడ భారీగా రాళ్లను రువ్వడం జరిగింది. గుంపును చెదరగొట్టడానికి పోలీసులు బాష్ప వాయువును ప్రయోగించారు.

ఇదే సమయంలో టిఆర్ఎస్ శాసన సభ్యులు, న్యాయవాదులు, బిజెపి కార్యకర్తలు, వామపక్ష పార్టీలు, వాటి అనుబంధ సంస్థలు, జిల్లాల నుండి వచ్చిన ప్రజలతోసహా వివిధ గ్రూపులు, వివిధ దిశల నుండి అప్పర్ ట్యాంక్‌బండ్ పైకి వెళ్లాలని గట్టిగా ప్రయత్నించారు. ప్రొఫెసర్ కోదండరాం, టిఆర్ఎస్ శాసన సభ్యులు, టిడిపి శాసన సభ్యులు, ఇతరులతోపాటు అనేకమందిని కస్టడీలోకి తీసుకోవడం జరిగింది. సుమారు 4000 మంది ఆందోళనకారులు బ్యారియర్‌లను విరగ్గొట్టి అప్పర్ ట్యాంక్‌బండ్ పైకి వచ్చారు. 33 విగ్రహాలలో 16 విగ్రహాలను ధ్వంసం చేసారు. చిక్కడపల్లి ఎసిపి వాహనానికి నిప్పు పెట్టారు. వీడియో కెమెరాలను ధ్వంసం చేసారు. మీడియా ఒబి వ్యాన్‌ను దహనం చేసారు. కొన్ని ఇతర ఆస్తులను కూడా ధ్వంసం చేసారు. 8 మంది పోలీసు అధికారులపై దాడి చేసి గాయపరిచారు. కొంతమంది ప్రజాప్రతినిధులు, మీడియా వ్యక్తులపై కూడా ఆందోళనకారులు దాడి చేసారు.

పోలీసులు పూర్తి సంయమనంతో వ్యవహరించారు. పరిస్థితిని అదుపు చేయడానికి బాష్పవాయువు ప్రయోగించి, లాఠిఛార్జ్ చేసారు. సంఘటనలపై కేసులను నమోదు చేయడమయింది. చట్ట ప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుంది.

12.10 PM

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, ఇవాళ జరిగినటువంటి సంఘటనల మీద తమరు స్పందించి ఈ చర్చకు అత్యధికమైన ప్రాధాన్యతనిచ్చినందుకు మీకు మా ధన్యవాదాలు తెలియపరుస్తున్నాను. దీని మీద అసలు ఈ విగ్రహాలేమిటి, వీటి ఆవశ్యకత ఏమిటి? అసలు వాటిని బద్దలుకొట్టడమేమిటి? అనేది నేటి యువతరానికి తెలియాల్సిన అవసరముంది కాబట్టి వీటి పూర్వాపరాల్లోకి వెళదాం సార్. అక్కడ ట్యాంక్‌బండ్ మీద ఒక శిలాఫలకం పెట్టడం జరిగింది. ఆ శిలాఫలకం మీద వున్నటువంటి వివరాలు చెబుతున్నాను.

" తెలుగు హృదయంగమ శుభాభినందనం..
ఇది జాతి చైతన్య స్ఫూర్తికి కళా ప్రాంగణం పట్టిన నీరాజనం..

తెలుగు జాతి బహుముఖ వికాసానికి దివిటీలెత్తిన మహనీయుల సంస్మరణం..
భావి తరాల సమైక్య భావనా సరళికి నిలువెత్తు మంగళ నీరాజనం.. సమర్పణం.. "

ఇట్లు ...
తెలుగు ప్రజా ప్రతినిధి
నందమూరి తారక రామారావు

1986 నవంబరు, 1 వ తేదీన ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం నాడు 33 తెలుగు వెలుగుల శిలా విగ్రహాలను ఆవిష్కరింపజేస్తూ, వివిధ నిపుణుల చేత, పెద్దల చేత, కళాకారుల చేత, కళా తపస్వుల చేత ఈ విగ్రహాలను ఆవిష్కరింపజేశారు. ఇటువంటి ఆలోచన మొట్టమొదటిసారిగా తెలుగు లలిత కళాతోరణాన్ని 89 రోజుల్లో నిర్మాణం చేసి, 1986 జనవరి, 10 వ తారీకున దాని ప్రారంభోత్సవం చేయడం జరిగింది. అదే స్పూర్తితో తెలుగు వెలుగుల విగ్రహాలను కూడా ఆంధ్రజాతికి, ఆంధ్ర సంస్కృతికి, భారతీయ సంస్కృతికి దర్పణంగా వున్నటువంటి పెద్దల తాలూకు విగ్రహాలను పెట్టాలనేటువంటి అభిప్రాయం ఆనాడు ఎన్.టి. రామారావు గారికి కలిగింది. అబిడ్స్ జంక్షన్‌లో శాంతి కపోతాన్ని ఎగురవేస్తున్నట్లు వున్న జవహర్‌లాల్ నెహ్రూ గారి కాంస్య విగ్రహాన్ని ఆయన చూసి, ఈ కాంస్య విగ్రహం తాలూకు చరిత్ర ఏమిటి, ఇది ఎవరు పెట్టారు, ఎప్పుడు పెట్టారని అడిగినప్పుడు, ఆయన సెక్రటరీ కోడేటి రామచంద్రరావు గారు – లతామంగేష్కర్ గారు ఈ నెహ్రూ కాంస్యవిగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి బహూకరిచారండీ, ఆ విధంగా బహూకరించినప్పుడు, దీన్ని అబిడ్స్ జంక్షన్‌లో పెట్టడం జరిగిందని చెప్పినప్పుడు దానికి ఆయన చాలా స్పూర్తి పొందారు. మనం ఇటువంటి విగ్రహాలను, ఆంధ్రుల తాలూకు వైభవాన్ని చాటిచెప్పే వ్యక్తుల తాలూకు విగ్రహాలను పెట్టాలనేటువంటి ఆలోచన అప్పటి నుండి ఆయన మనస్సులో వుండి జరిగింది. దానికి స్థలాలను ఎక్కడ కేటాయించాలని చూసినప్పుడు, ట్యాంకు బండ్ పార్కుని వెడల్పు చేసి అక్కడ విగ్రహాలను పెడితే బాగుంటుందనే అభిప్రాయం ఆయనకు కలగడం జరిగింది. ట్యాంకు బండ్‌ను వెడల్పు చేసే కార్యక్రమం.. దాన్ని వెడల్పు చేయాలని అన్నప్పుడు ప్రజలందరూ భయపడ్డారు. అన్ని రాజకీయ పార్టీలు వ్యతిరేకించాయి. ఆ స్ట్రక్చర్ వుంటుందో, పోతుందో, ఇది సరైనటువంటి నిర్ణయం కాదని వ్యతిరేకించడం కూడా జరిగింది. ఆందోళనలు, ధర్నాలు కూడా చేశారు. కానీ ఆయన దేనికీ కూడా జంకలేదు. ఖచ్చితంగా నేను దీన్ని అమలుపరుస్తానని చెప్పి, అప్పటి మున్సిపల్ కమీషనర్ అర్జున్‌రావు, అలాగే ఆర్ అండ్ బి సి.ఇ. రాఘవన్, కార్యదర్శిగా వున్నటువంటి నటరాజన్ వాళ్లందర్నీ కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుని, అక్కడ ఈ ప్రాజెక్టును టేకప్ చేయడానికి ఆయన నిర్ణయం తీసుకోవడం జరిగింది. దానికేమిటంటే 89 రోజుల్లో ఏ రకంగానైతే తెలుగు లలిత కళా తోరణాన్ని నిర్మాణం చేశారో, టైం బౌండ్ ప్రాజెక్టు నిర్మాణం చేయాలనేది మొదట నుండీ ఆయనకున్న అలవాటు. ఆ అలవాటులో భాగంగానే 30 రోజుల్లో ట్యాంక్‌బండ్‌ను వెడల్పు చేయాలనే నిర్ణయం తీసుకున్నారు. ప్రపంచ వింతల్లో ఇదొక వింత. 54 అడుగుల ఎత్తు వుండే కాంక్రీటు గోడల్ని నిర్మించడమంటే తమాషా కాదు అధ్యక్షా.

శ్రీ కె. జానారెడ్డి: అప్పటి ఆర్ అండ్ బి మినిస్టర్‌ను కూడా కోట్ చేయండి.

శ్రీ దాడి వీరభద్రరావు: సారీ సార్. అప్పటి ఆర్ అండ్ బి మంత్రి మన జానారెడ్డి గారు సార్. సారీ.. సారీ.. ఆనాటి ఆర్ అండ్ బి మినిస్టర్ జానారెడ్డి గారు రామారావు గారికి అత్యంత ఆప్తులు. క్యాబినెట్లో కూడా పక్క సీటే వుండేది. ఆ ఎదురుగా వున్న సీటు తరువాత మాకుండేది. సార్, అక్కడ ఆ విధంగా ఈ ప్రాజెక్టును 30 రోజుల్లో పూర్తి చేయాలనేది ఒక యజ్ఞం, తపస్సు ఆయన చేయడం జరిగింది. వీరందరూ కలిసి 1986

సెప్టెంబరు, 28 వ తారీకున దాన్ని ప్రారంభించారు. ఆ విధంగా ప్రారంభించి అక్టోబర్, 26 వ తారీకునాటికి సరిగ్గా 30 రోజుల్లో పూర్తి చేయడం జరిగింది. ఆ టైం బౌండ్‌లో 30 రోజుల్లో పూర్తి చేసిన ఘనత ఆవేళ ఎన్.టి.రామారావు గారికే దక్కడం జరిగింది. 2.38 కిలోమీటర్ల పొడవున వున్నటువంటి ట్యాంక్‌బండ్‌ను వెడల్పు చేసి అక్కడ 33 విగ్రహాలను ఏర్పాటు చేసే విషయమై ఒక కమిటీని కూడా నెలకొల్పారు. విగ్రహాలు ఏముండాలి? ఎవరి విగ్రహాలుండాలి? ఆ కమిటీ సజెస్ట్ చేసిన ప్రకారంగా, ఇంకా మరో 20 విగ్రహాలు పెట్టాలనుకున్నారు. కానీ టైం సరిపోదు. కాంస్య విగ్రహాలు తయారుచేసే వాళ్లను మద్రాసు నుండి రప్పించడం జరిగింది. గణపతి స్థపతిని పిలిపించి శాస్త్రోక్తంగా విగ్రహాలు అక్కడ ఏర్పాటు చేయడం జరిగింది. ఆ విధంగా ఏర్పాటు చేసినప్పుడు, ఇందులో ప్రధానమైనటువంటి శిల్పులందరినీ సంప్రదించి, రాజగోపాల్ అని మద్రాసు కళాక్షేత్రంలో వున్నటువంటి విశ్వవిఖ్యాత శిల్పి అయిన దేవీ ప్రసాద్‌రాయ్ గారి తాలూకు శిష్యులు అయినటువంటి ఆయన్ని పిలిపించి, ఆయన పర్యవేక్షణలో ఈ విగ్రహాలన్నింటినీ తయారు చేయడం జరిగింది. వాటన్నింటి నిర్మాణం కూడా ఇక్కడే ఆ 30 రోజుల్లో చేయడం జరిగింది. ఆ నిర్మాణం చేసేటప్పుడు ప్రతిరోజూ ఒక గంట సేపు ట్యాంకు బండ్ పార్కుకు వెళ్లే వారు, రెండో గంట విగ్రహాలు తయారు చేసే చోట స్పెండ్ చేసేవారు. రోజులో రెండు గంటలు దీనికి కేటాయించి విగ్రహాలు ఏర్పాటు చేయించడం జరిగింది. కళాశిల్పి వేలుస్వామి బృందం వీటన్నింటిని తయారు చేయడం జరిగింది.

ఇక్కడ తమకు తెలియజేయాల్సిందేమంటే సార్.. ఆనాడు ఈ విగ్రహాలకు ఫోటోలు కావాలి. ఫోటోలు లేవు. ఆదికవి నన్నయ భట్టారకునికి ఫోటో ఎక్కడుందండీ? తిక్కనకు ఫోటో ఎక్కడుందండీ? ఎర్రనకు ఫోటో ఎక్కడుందండీ?..

శ్రీ శత్రుచర్ల విజయరామరాజుః అందుకే అన్నింటికీ ఎన్.టి.రామారావు గారి ఫోజులు పెట్టారు.

శ్రీ దాడి వీరభద్రరావు ః కాదు.. కాదు.. అప్పుడు మీరు కూడా కొన్నాళ్లు ప్రభుత్వంలో వున్నారు. ఎంత స్టడీ చేయడం జరిగిందంటే.. అందుకే అంటున్నాను. ఎలా పెట్టారన్నది మన మంత్రి గారిలాంటి వాళ్లకే తెలియదు. మన విశ్వనాథ సత్యనారాయణ గారు, ఆదికవి నన్నయ గురించి , ఆదికవి నన్నయ రూపం ఇలా వుంటుందని పద్యాలు వ్రాయడం జరిగింది. దాన్ని బేస్ చేసుకుని డిజైన్ చేయడం జరిగింది. ఆ డిజైన్ చేయడం కూడా స్కెచెస్ అన్నీ, వీరరాజు, కళాభాస్కర్ అని మద్రాసు నుండి ఆర్టిస్టులను రప్పించి వాళ్లచేత స్కెచెస్ తయారు చేయించడం జరిగింది. తరువాత అక్కడున్నటువంటి నాగరాజారావు, జైహింద్ సత్యం, విక్టర్ బార్లే, జి.ఎన్. భూషణ్ లాంటి ఫోటోగ్రాఫర్లు కూడా సహకారమందించారు. వాళ్ల దగ్గర వున్నటువంటి ఫోటోలను సేకరించి, ఫోటోలు లేనటువంటి వాళ్లకి ఏదో ఒక లిటరరీ బ్యాక్‌గ్రౌండ్ కావాలి, ఆ బ్యాక్‌గ్రౌండ్‌తో స్కెచెస్ తయారు చేయించారు.

తిక్కన తాలూకు రూపం ఎలా వచ్చిందంటే, ఆయన తాలూకు శిష్యులయినటువంటి కేతన, మారన వారిద్దరి కావ్యాల్లో మా గురువు గారు ఇలా వుండేవారు, ఫేస్ ఇలా వుండేది, ముక్కు ఇలా వుండేది అని వాళ్లు వ్రాసినటువంటి పద్యాలున్నాయి. ఆ పద్యాల్లోని వర్ణనలను ఆధారంగా తీసుకుని వారి స్కెచెస్ తయారుచేయడం జరిగింది. అంటే ఫోటోలు లేనటువంటి వారందరికీ కూడా ఇటువంటి స్కెచెస్‌లు తయారు చేయడం జరిగింది. ఆ విధంగా విగ్రహాలు చేసిన తరువాత అందరూ ఆదరించారు. ఆ ప్రాజెక్టు ఎప్పుడైతే ప్రారంభమయ్యిందో,

చాలా మంది ఆదరించారు, చాలా బ్రహ్మాండంగా వుందన్నారు. ఆ ప్రాజెక్టు ఎప్పుడైతే షేప్‌కు వచ్చిందో, ప్రారంభమయ్యిందో లక్షమంది ప్రేక్షకులు ప్రతిరోజూ కూడా...

శ్రీ కె. జనార్ధనరెడ్డి (నామినేటెడ్) : అధ్యక్షా, నిన్న జరిగిన దానికి బాధపడుతూ దాని గురించి ఇప్పుడు వీరభద్రరావు గారు చెబుతున్నవన్నీ అవి ఎట్లా స్టార్ట్ చేశారు అనేవన్నీ వినడానికి ఈ రోజే కాదు, మనకు ఇంకొక సంవత్సరం కూడా సరిపోదు. నిన్న జరిగిన దాని విషయంలో అందరికీ బాధ వుంది కాబట్టి, అది ఎందుకు జరిగింది? రేపు జరగాల్సింది ఏమిటి? అనే విషయాలపై చర్చ జరుపుకుంటే బాగుంటుంది. ఇప్పుడవన్నీ చెప్పుకుంటూ పోతే.. సమయం కూడా 12.00 గంటలు అవుతోంది. 33 విగ్రహాలు గురించి చెప్పాలంటే, 33 రోజులు కూడా సరిపోదు. విగ్రహాలు పెట్టింది వాళ్లే. కాదని కాదు.

(మేము మానసికంగా బాధపడి చెబుతున్నామండీ – అని తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు డా.శ్రీమతి మసాల పద్మజ మరియు శ్రీమతి నన్నపనేని రాజకుమారి గార్లు తమ స్థానం వద్ద నిలబడి అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

శ్రీ కె. జనార్ధనరెడ్డి: విగ్రహాలు పెట్టినాక.. మేమూ బాధపడుతున్నాం. బాధ లేదని కాదు. మా బసవ పున్నయ్య గారు బాధపడి, బాధపడి గొంతుపోయిందిక్కడ. కాదని కాదు. మేము అనేదేమిటి? విగ్రహాలు పెట్టలేదని ఎవరన్నారు? విగ్రహాలు పెట్టలేదని మేము ఎవ్వరం అబ్జెక్షన్ చేయడం లేదు కదా. ఇప్పుడు ఇవన్నీ చెప్పుకుంటూ పోతే మానసికంగా.. చర్చ వేరే విధంగా పోతుంది అధ్యక్షా.

MR. CHAIRMAN: (addressing Sri Dadi Veerabhadra Rao) Take it in a right spirit. Concise చేసి summary చెప్పండి.

శ్రీ దాడి వీరభద్రరావు: ఓకె సార్, నేను ముందే చెప్పాను. మా మంత్రి గారు కూడా ఇందాక పూర్వాపరాలు ఏమిటి, దాని విషయమేమిటని అడిగారు. కాబట్టి, ఇలాగ కొంతమందికి తెలియదు. It's over. ఇది చెప్పకుండా విగ్రహాలు బద్దలైపోయాయి అనంటే కొంపేం మునిగిపోయింది అనే వాళ్లున్నారు. అదే విగ్రహాలు బద్దలు కొట్టే వాళ్లంటున్నారు. ఆ ఏమిటి? విగ్రహాలు పోయాయి. పోతే ఇంకో విగ్రహం పెడతాం. కొంప మునిగిపోయిందేమిటి? ఏమిటి ఇంత వర్రీ అయిపోతున్నారు? అని అడిగేవాళ్లున్నారు. వాళ్లకి సమాధానం చెప్పవలసిన అవసరం కూడా వుంది కదా. యూత్‌కి హిస్టరీ తెలియాలి కదా.

శ్రీ కె. జనార్ధనరెడ్డి: నేను ఆ మాట అనలేదు.

శ్రీ దాడి వీరభద్రరావు: మీరు కాదు. అలా అనేవారు కూడా వున్నారు. జనార్ధనరెడ్డి గారికి ఈ విషయాలన్నీ తెలిసి వుండొచ్చు అధ్యక్షా. ఆయనకి తెలిసుంటే మాకందరికి తెలిసి వుండొచ్చని లేదు.

శ్రీ కె. జనార్ధనరెడ్డి: నాకు కూడా చాలా గుర్తున్నాయి. మేము అనేది అది కాదు.

శ్రీ దాడి వీరభద్రరావు : మీకు ఇష్టం లేకపోతే బయటకు వెళ్లవచ్చు. మరీ మీ అంత ఫ్రస్ట్రేషన్... నేను ఏం మాట్లాడాలో మీరు శాసించక్కర్లేదు. నేను ఏం మాట్లాడాలో మీరు శాసించొద్దు. మాట్లాడేటప్పుడు

మాట్లాడొద్దు. ఏం.. ఓర్వలేకపోతున్నారా ఏమిటి? ఎన్.టి.రామారావు గారి గురించి మాట్లాడితే ఓర్వలేకపోతున్నారేంటి? మీకున్న హక్కు ఏమిటి? నన్ను మాట్లాడనీయకుండా చేయడమా? నన్ను మాట్లాడనీయకుండా చేయడమే మీకున్న హక్కా అని అడుగుతున్నాను.

మ.12.20

ఏం హక్కు ఉంది మీకు? నన్ను మాట్లాడనీయకుండా చేయడమా మీ హక్కు? ఎవరిని అడ్డుకుంటారు మీరు? దౌర్జన్యం మీరు చేస్తున్నారు.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : వీరభద్రరావుగారూ....

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా ! మాకు రక్షణ కావాలి. నేను మాట్లాడుతున్నపుడు సభను డిస్టర్బ్ చేస్తున్నారు.

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

డా మసాల పద్మజ : అధ్యక్షా ! సభ సజావుగా జరగవద్దా?

మిస్టర్ ఛైర్మన్ : మీరు కూర్చోండమ్మా ! ఆయన మాట్లాడతారు. వీరభద్రరావుగారూ... సమయం ఉన్న దాంట్లో మనం యూజ్ చేసుకోవాలి.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా ! మాట్లాడడం మానెయ్యమంటే మానేస్తాను మీ ఇష్టం. ఒక సభ్యులు అభ్యంతరం చెబుతున్నంతమాత్రాన మీరు నాకు వార్నింగ్ ఇవ్వడం న్యాయం కాదు. ఒక సభ్యులు ఎన్.టి.రామారావుగారి గురించి నేను చెబుతుంటే భరించలేనటువంటి వ్యవహారంగా ఉంది. చనిపోయిన వ్యక్తి గురించి చెప్తోంటే అభ్యంతరమేమిటి?

(అంతరాయం)

శ్రీ డి.శ్రీధర్‌బాబు ( మంథని ): మీరు చెప్పే చరిత్రలో తప్పు ఉందని అనడంలేదు. ఆ టాపిక్‌లో సెన్సిటివ్ ఎలిమెంట్స్ ఉన్నాయి కాబట్టి వేరే వైపుకు దారితీయవద్దని ఆ సందర్భంగా చెప్పడం జరిగింది. మీరు చెప్పే విషయంలో అభ్యంతరం తెలియచేయడం లేదు.

SRI DADI VEERABHADRA RAO : Sir, I am on topic.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: వీరభద్రరావుగారూ..... మీరు మామూలుగా ప్రశాంతంగా ఉంటారు. It is very difficult to see in a different role.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా ! ఎంతో ప్రశాంతంగా చెబుతున్నాను. ఇర్రిటేట్ చేయకూడదు. చెబుతున్నపుడు ఇర్రిటేట్ చేయాల్సిన పనేంటి? మమ్మల్ని వేడెక్కించడం ట్రెజరీ బెంచెస్ వాళ్ళే చేస్తున్నారు.

మిస్టర్ ఛైర్మన్ : అయినా మీరు ప్రశాంతంగానే ఉంటారు (వీరభద్రరావుగారిని ఉద్దేశించి)

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా ! నేను ప్రశాంతంగానే ఉన్నా ఆయన (శ్రీ కె.జనార్ధన్ రెడ్డి) చెప్పిన తరువాత మీరు మైక్ కట్ చేసేస్తారా?

MR CHAIRMAN: You never played this role.

శ్రీ దాడి వీరభద్రరావు : నాకు తెలుసు మీరు చెప్పక్కరలేదంటే నేను కూర్చుంటాను. ఆయనకు ఎన్.టి రామారావు గారి గురించి తెలిస్తే ఆయననే చెప్పమనండి. నేను కూర్చుంటాను.

MR CHAIRMAN: Each and everybody want to talk on something the same subject. సబ్జెక్ట్ ఇంపార్టెంట్, ముఖ్యమైంది.

శ్రీ దాడి వీరభద్రరావు : సబ్జెక్ట్ ముఖ్యమైనదే, కానీ ఆఫ్టరాల్ ఒక 30 విగ్రహాల గురించి ఎందుకు వర్రీ అయిపోతున్నారనే చర్చ వచ్చింది. కొంతమంది స్టేట్‌మెంట్స్ కూడ ఇచ్చారు. ఈ విగ్రహాలు లేకపోతే ఏమైపోతుంది వేరేవి పెడతారని అంటున్నారు. ఆరోజు ఆ విగ్రహాల వెనుక ఎంత శ్రమ ఉందో, ఆ విగ్రహాల తయారీ టైమ్‌లో జానారెడ్డిగారు కన్‌సర్న్‌డ్ మినిస్టర్‌గా ఉన్నారు. ఆయన ఎన్నో బాధలు పడ్డారు. ఆ తరువాత నేను కూడా మినిస్టర్‌గా ఉన్నాను. విగ్రహాల తయారీకి ఎన్ని బాధలుపడ్డామనేది ఈనాటి జనరేషన్‌కి తెలియాలి కదా. బుద్ధుడి విగ్రహం పెట్టినపుడు నేను మినిస్టర్‌గా ఉన్నాను, ఇప్పటి ఛీఫ్ సెక్రటరీ ఎస్.వి ప్రసాద్‌గారు అప్పుడు ఇన్‌ఫర్మేషన్ డైరెక్టర్‌గా ఉన్నారు. భువనగిరి నుండి ఏకశిల విగ్రహాన్ని తీసుకురావడం కోసం 12 బ్రిడ్జిలు వీక్‌గా ఉంటే వాటిని రీ కన్‌స్ట్రక్ట్ చేయాల్సి వచ్చింది. వీటికి ఇటువంటి చరిత్రలున్నాయి. చరిత్రలు రూపుమాపేద్దాం, చరిత్ర వద్దంటే ఎలా? చరిత్రను తెలుసుకోవడం మంచిది.

ట్యాంక్‌బండ్‌పై విగ్రహాలను అప్పటిరోజులలో ప్రతిరోజూ ఒక లక్ష మంది వరకు వచ్చి చూసి వెళ్ళే పరిస్థితి ఉండేది. ప్రతి ఒక్కరూ అభినందించేవారు. సి.నారాయణరెడ్డిగారు ఆ విగ్రహానికి సంబంధించిన వర్ణనలతో ప్రతి శిలాఫలకంమీద వ్రాయడం జరిగింది. అటువంటి చరిత్ర కలిగిన ఈ విగ్రహాలను ఇవాళ ధ్వంసం చేసే కార్యక్రమం ఎందుకొచ్చింది? 33 విగ్రహాలలో 16 విగ్రహాలను ధ్వంసం చేశారు. మరొక 3 విగ్రహాలు డ్యామేజ్ చేశారు. మిగిలిన విగ్రహాలు తక్కువ ఉన్న పరిస్థితి ఉంది. రాత్రి 8గంటలకు చూడడానికి వెళ్ళాను. ఆ విగ్రహాలను చూస్తే చాలా బాధ వేసింది. నేను వెళ్ళిన టైమ్‌కి కొంతమంది తెలంగాణా వాళ్ళు వచ్చారు. వాళ్ళు కూడా ఇది చాలా బాధాకరమైన విషయమని చెప్పడం జరిగింది. ఏ ప్రాంతం వారైన ఆ విగ్రహాలను చూస్తే వారి బాధను ఎక్స్‌ప్రెస్ చేస్తారు. అన్నిప్రాంతాలకు సంబంధించిన పెద్దల విగ్రహాలు అక్కడ ఉన్నాయి.

మొట్టమొదటి నుంచి ట్యాంక్‌బండ్ మీదే మిలీయన్ మార్చ్‌ను అనౌన్స్ చేస్తున్నారు. ఆ తరువాత కొంత మంది విగ్రహాలను బద్దలు కొడతామనే స్టేట్‌మెంట్ ఇచ్చారు. అవి పేపర్లో రావడం కూడా జరిగింది. చాలా క్లారిటీగా ఇచ్చారు. ఇచ్చినపుడు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి కదా! ప్రకటనలు వచ్చినపుడు

తగినటువంటి చర్యలు తీసుకోవడంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు వెనుకంజ వేసింది? అలానే కేంద్ర ప్రభుత్వం నుంచి బలగాలు రప్పించారు. వాటికోసం కొన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నారు. ఈ బలగాలన్నీ ఏమైపోయాయి? ఉదయం నుంచి ఎం.ఎల్. ఏలు, ఎం.పిలను అరెస్ట్ చేశారు కానీ జనాలను ఒంటిగంట తర్వాత లోపలకు పంపించడంలో పోలీసులు పూర్తిగా విఫలమయ్యారు. మధ్యాహ్నం రెండున్నర గంటలయ్యేటప్పటికి ఇక్కడొక 25 మంది పోలీసులు, అక్కడొక 25 మంది పోలీసులు తప్ప ఎవరూ లేరు? వచ్చినటువంటి పోలీసులు వెనక్కు వెళ్ళిపోయారు? పోలీసులు ఎందుకు వెనక్కు వెళ్ళారనే దానిపై విచారణ జరపాలి.

లోయర్ ట్యాంక్‌బండ్ నుంచి పైకి రావడం జరిగింది. ఆ రోడ్డు టోటల్‌గా ఫ్రీగా వదిలేశారు. వాళ్ళేమీ మామూలుగా రాలేదు. విధ్వంసకాండ చేసుకుంటూ వచ్చారు. అక్కడ డ్వాక్రా భవనాన్ని, లేపాక్షి ఎంపోరియంను, ఎ.టి.ఎంను కాల్చి తగలపెట్టడం జరిగింది. ఇవన్నీ చేసుకుంటూ ట్యాంక్‌బండ్ మీదకు వచ్చి అక్కడ ఉన్న విగ్రహాలను బద్దలు కొట్టారు. వట్టి చేతులతో మనం వెళ్ళి ఒక విగ్రహాన్ని తీయగలమా? ఖచ్చితంగా వాళ్ళు గునపాలు, పారలు, వెపన్స్‌తో అక్కడకు వచ్చారు. అవి కాంస్య విగ్రహాలు కనుక వెపన్స్‌తో బద్ధలు కొడితే తప్ప విగ్రహాలు బయటకువచ్చే పరిస్థితి లేదు. సిమెంట్ విగ్రహాలు కావు. ఒక విగ్రహాన్ని రంపంతో కట్ చేసినట్లు అక్కడ ఉన్నటువంటి వాళ్ళు చెప్పారు. ఇన్ని వెపన్స్‌తో వాళ్ళు వస్తుంటే ఈ ప్రభుత్వం ఏం చేస్తోంది ? అక్కడ ఆ రోజుఖచ్చితంగా అది టార్గెట్ ప్లేస్‌గా ఉంది. చర్యలు తీసుకోవడంలో ఎందుకు విఫలమైంది ?

ట్యాంక్‌బండ్‌పై ఉన్న పోలీసు వాహనాలు దగ్ధం చేశారు. మీడియా మీద ధ్వజమెత్తారు. సుమారు 20 వీడియో కెమెరాలను, 15 ఫోటో కెమెరాలను కూడా బద్దలు కొట్టారు. మహిళా విలేఖరి మీద దాడి చేసి ఒక ఓ.బి వ్యాన్ దగ్ధం చేయడం జరిగింది. మీడియా వారందరిని కొట్టడం జరిగింది. ఇటువంటి కార్యక్రమాలు చేసిన తరువాత ఈ రాష్ట్ర ప్రభుత్వం నైతిక బాధ్యతే కాకుండా పూర్తి బాధ్యత వహించాలి కదా! మాకుండే అనుమానం రెండున్నర టైమ్‌లో పోలీసులు ఎప్పుడైతే నిర్వీర్యం అయిపోయి విత్‌డ్రా అయిపోవడం జరిగిందో ఈ పోలీసులను విత్‌డ్రా చేయించెదవరు? Whether DCP, CP, DGP, Home Minister or Chief Minister ఎవరో తెలియాలి కదా సార్. ఎవరో ఒకరు బాధ్యత కలిగినటువంటి వారు మీరు వెనక్కు వచ్చేయండని చెప్పకుండా పోలీసులు వెనక్కు వెళ్ళరు.

పేమెంట్స్ చేసి నార్త్ నుంచి, సెంట్రల్ నుంచి పోలీసులను తెప్పించుకున్న తర్వాత వారిని ఉపయోగించుకోకుండా ఇక్కడున్నటువంటి వాళ్ళని తూ తూ మంత్రంగా ఒక 50 మందిని పెట్టి, పోతే పోయిందిలే విగ్రహాలనే కదా బద్దలు కొట్టేది, బద్దలు కొట్టినపుడు ఏం జరిగితే అదే జరుగుతుంది వాళ్ళ మీద ఏ చర్యలు తీసుకోకూడదనే నిర్ణయం ఏమైనా తీసుకున్నారా? ఇది ఒక త్రెట్. మేము ఒక చిన్న కార్యక్రమం ఇచ్చిన తర్వాత ఈ కార్యక్రమంలో మేము నిర్విఘ్నంగా ఈ విగ్రహాలన్నీ బద్దలు కొట్టాము. ఇది విగ్రహాల మీద ఉన్నటువంటి ద్వేషంకాదు సార్. రాష్ట్ర ప్రభుత్వాన్ని ఛాలెంజ్ చేసే చర్య ఇది. రేపు హైదరాబాద్‌లో కూడా ఖచ్చితంగా ప్రైవేట్ ప్రాపర్టీ కానీ, పబ్లిక్ ప్రాపర్టీ కానీ, సెక్రటేరియట్ కానీ, అసెంబ్లీ కానీ దేనిమీదైనా మేము అటాక్ చేస్తాము మీరేం చేస్తారో చేసుకోండనే ఛాలెంజ్ క్రింద రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన అవసరం ఉంది. జీవం లేనటువంటి విగ్రహాలను బద్దలు కొడ్తే ఏమైందని కొన్ని రాజకీయ పార్టీల నాయకులంటున్నారు. ఇవాళ జీవం లేని విగ్రహాలను కొట్టారు, రేపు జీవం ఉన్న మనుషులను కూడా లేపేస్తారు వీళ్ళు.

మ.12.30

ఈ రకమైన లా అండ్ ఆర్డర్‌ని బేస్ చేసేటువంటి పరిస్థితి వస్తే ఈ రాష్ట్రంలో ఎవరికి రక్షణ ఉండేటువంటి పరిస్థితి ఉండదు. ఇటువంటి ఆందోళనలకు ప్రజల తాలూకు మద్దతు, సానుభూతి కూడా ఉండదు. ఒక ఇష్యూ బేస్ చేసుకొని ఈ రకమైనటువంటి ఉద్యమాలు చేసి, మన ఆంధ్రుల తాలూకు సంస్కృతిని భారతీయ సంస్కృతిని తగలబెట్టేటువంటి చర్యల ద్వారా, ఈ జాతిని అగౌరవపరిచేలా చేయడం, ఈ ప్రభుత్వాన్ని ఛాలెంజ్ చేసేలాగా చేయడం మంచిది కాదు. ట్యాంకుబండ్ విషయానికి సంబంధించి ఇప్పటివరకూ ఒక్కళ్ళని కూడా అరెస్టు చేయలేదు.

పత్రికల్లో దీనికి సంబంధించిన వారిపై చర్యలు తీసుకుంటామని రాయడం జరిగింది. ఏం చర్యలు తీసుకున్నారు? పోలీసులు పూర్తి సంయవనంతో వ్యవహరించారు అన్నారు. పోలీసులు పూర్తి అసమర్ధతతో వ్యవహరించారు అనిచెప్పడానికి బదులు పోలీసులు సంయవనంతో వ్యవహరించారు అనిచెప్పడం జరిగింది. తరువాత ఈ సంఘటనలకు కారకులైన వారిపై కేసులు నమోదు చేయడం, చట్ట ప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుంది అన్నారు. ఎవరి మీద, ఎప్పుడు చర్య తీసుకుంటారు? అసలీ రాష్ట్రంలో ముఖ్య మంత్రి ఉన్నారా, హోంమంత్రి ఉన్నారా, ప్రభుత్వం ఉందా, పోలీసు యంత్రాంగం ఉందా అని ప్రజలు క్వశ్చన్ చేసే పరిస్థితి ఈరోజు రావడం జరిగింది. దీనికి పూర్తి బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వానిదే. ఈ సంఘటన జరిగిన తరువాత ఈ రాష్ట్ర ప్రభుత్వం ఒక్క క్షణం కూడా పాలనలో ఉండటానికి అర్హత లేదు. ముఖ్య మంత్రిగారు రాజీనామా చేయాలని నేను డిమాండ్ చేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం పూర్తి వైఫల్యం చెందింది. ముఖ్యమంత్రి, రాష్ట్ర యంత్రాంగమే ఈ వైఫల్యానికి పూర్తి కారకులు, బాధ్యులుగా తీసుకోవాలని తెలియపరుస్తూ ఈ చర్యలకు పల్పడిన వారిని మరొక 24 గంటలలో నైనా పట్టుకుంటామని హామీని ఇవ్వాలి, తరువాత ఎవరైతే వీళ్ళని ప్రోత్సహించారో అటువంటి వాళ్ళ మీద కూడా కేసులు నమోదు చేయాలనీ, వారిని అరెస్ట్ చేయాలని నేను డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు (ఖమ్మం) : అధ్యక్షా, అత్యంత బాధాకరమైన విషయం చర్చిస్తున్నాము. ఫుల్ హౌస్ ఉంటే బాగుండేది. దురదృష్ట వశాత్తూ కొన్ని ఇబ్బందికరమైన పరిస్థితుల్లో కొంతమంది సభకు రాలేదు. సభలో సభ్యులు అందరూ లేరు....

MR CHAIRMAN: I think the House is full, that is not the topic.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: సార్, నిన్న జరిగినటువంటి ట్యాంక్‌బండ్ ఘటనలను పూర్తిగా ఖండిస్తున్నాను. దాడి వీరభద్రరావు గారు చెప్పినట్లు చారిత్రకక్రమంలో ట్యాంక్‌బండ్ మీద విగ్రహాలు ప్రతిష్టించబడినవి. కారణాలు ఏమైనా, కీ.శే. ఎన్.టి. రామారావు గారు ముఖ్యమంత్రిగా వున్న కాలంలో, నాకు బాగా గుర్తుంది 1985-86 లో, సీజన్ లో పంటలు బాగా పండలేదు. మహబూబ్‌నగర్, అనంతపూర్ జిల్లాల్లో తీవ్ర కరువు ఉంది. ఈ విగ్రహాల కోసం సుమారుగా మూడున్నర కోట్ల రూపాయలు ఖర్చు చేసి పెట్టిస్తూ ఉంటే, కరువుకాటకాల్లో రాష్ట్రం ఉన్న ఈ పరిస్తితుల్లో విగ్రహాలు పెట్టడం అవసరమా అని విమర్శలు కూడా చేశారు. తరువాత కాలంలో ఈ ట్యాంక్‌బండ్ విగ్రహాలు చారిత్రకంగా ప్రజల మధ్య ఎఫినిటీని పెంచడానికి

ఉపయోగపడుతాయని అభిప్రాయపడ్డాము. అన్ని రకాల ఉద్యమాలకి ట్యాంకుబండు బాగా ఉపయోగపడింది. ఈ రోజు ఆ విగ్రహాలని ధ్వంసం చేసినవారు ఎవరైనా సరే నేను ఫలానా అనిచెప్పలేను కానీ ప్రభుత్వానికి తప్పకుండా తెలిసే ఉంటుంది. ఎందుకంటే ఇంటిలిజెన్సు ఉంది. విగ్రహాల నిఘాకోసం పోలీసు పారామిలిటరీ వారిని ఏర్పాటు చేశామని డిసిపి గారు చెపుతున్నారు. అయినా సరే పన్నెండో, పదహారో విగ్రహాలను ధ్వంసం చేశారు. ఇది చాలా బాధాకరమైనటువంటి, ఇబ్బందికరమైనటువంటి పరిస్థితి. అన్ని ప్రాంతాల ప్రజలకు ఇబ్బందికరమైనటువంటి పరిస్థితిని సృష్టించారు. ఈ చర్యలకు పాల్పడ్డవారెవరైనా సరే తీవ్రమైన చర్యలు తీసుకోవాలి.

అలాగే దీవించాలనో, ఆశీర్వదించాలనో లేదా సంఘీభావం తెలియచేయడానికో వచ్చిన కెకెఆర్, మధుయాష్కిల మీద దాడి చేశారు. దానిని కూడా ఖండిస్తున్నాము. ఈ దాడికి సంబంధించిన విషయం కూడా స్పష్టంగా తెలియాల్సినటువంటి ఆవసరం ఉంది. ప్రెస్ పీపుల్ మీద, పోలీసుల పైన దాడి చేయడం, మీడియా వ్యాను బర్న్ చేయడం, కెమారాలు లాక్కొని పారేయడం ఈ రకమైనటువంటి చర్యలు చేసినటువంటి వారిని వారియొక్క విజ్ఞతకి వదిలిపెట్టకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని నా వైపు నుంచి నేను డిమాండ్ చేస్తున్నాను.

ఈ 10వ తారీఖు జరిగిన మిలియన్ మార్చ్ – మేధావులుందరికీ ఈ అంశం మీద ఒక పరిమితమైన అంగీకారం వచ్చిందనుకుంటాను. ఉదయం పరీక్షలకు ఇబ్బందికలగకుండా విద్యార్థులని అలౌ చేసి పరీక్షలు యధాతథంగా జరగాలని, పిల్లల అకడమిక్ కెరీర్ వేస్ట్ కాకూడదని మధ్యాహ్నం ఒంటిగంట నుంచి నాలుగుగంటల వరకూ మిలీనియం మార్చ్‌ని జరిపాలని నిర్ణయం తీసుకున్నారు.

ప్రదర్శకుల్ని అన్నివైపుల నించి ఆపుచేశారు. అష్టదిగ్బంధన చేశారు. బహుశా ఎమర్జెన్సీ పీరియడ్‌లో కూడా అంత నిర్మానుష్యంగా లేదు. పోలీసులు సంయమనం పాటించారని కొంతమంది అంటున్నారు. లేదు మధ్యాహం 2.30 తరువాత విత్‌డ్రా అయ్యారు అని కొంతమంది అంటున్నారు. ఇదే నిజమైతే ఇంతమంది బెటాలియన్లని, పోలీసులని తీసుకువచ్చి ఏంలాభం? దీనికి ఖర్చు ఎంత అయివుంటుంది?

మ.12.40

అధ్యక్షా, నిన్నటి బందోబస్తుకు ఎన్నో కోట్లు ఖర్చు అయి ఉంటుంది. అల్టిమేట్‌గా, అంత సెక్యురిటీని ఏర్పాటు చేసినా ఈ ప్రాపర్టీని రక్షించలేకపోయాము. We couldn't protect the property, , we couldn't protect the ideas, which we are praying now. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందా అనేది ఆలోచన చేయాలి. మానవ మాత్రుడు ఎవరికీ సాధ్యం కాకపోతే, can't but positionలో ఎవరైనా ఏమైనా అనుకోవచ్చు. అది సాధ్యమయ్యే రీతిగా ఉండి ఆపుచేయలేదనే అభిప్రాయం కానీ, అలో చేశారనే అభిప్రాయం కాని, పలుగు, పారలతో వచ్చి వాటిని పెకలించడానికి స్కోప్ ఇచ్చారనే అభిప్రాయం ఉంటే దీనిలో ఎవరిదో ఒకరి పాత్ర తప్పకుండా ఉండి ఉండాలి. విద్యార్థులు చేశారా? సంఘ విద్రోహులు చేశారా? ఇంకెవరైనా చేశారా? లేకపోతే వాళ్లే చేసారా? నిన్న కూడా రికార్డులలో పెట్టాను. మరొకసారి రికార్డులలోకి వెళుతున్నాను. నిన్నటి రోజున ట్యాంక్‌బండ్ వద్దకు అసెంబ్లీ నుండి తెలుగుదేశం పార్టీ తెలంగాణ ఎం.ఎల్.ఏలు వెళుతుంటే, వారిని మధ్యలోనే అరెస్ట్ చేసి గోషామహల్ పోలీస్ స్టేషన్‌లో పెట్టారు. తరువాత, టీఆర్‌యస్ పార్టీ ఎం.ఎల్.ఏ లు వెళుతుంటే

వాళ్లను కూడా అరెస్ట్ చేసి ఎక్కడో పెట్టారు. టీఆర్ఎస్ పార్టీకి చెందిన ఒక్క హరీశ్వరరావు గారు మాత్రం ఏదో ప్రయత్నం చేసి ట్యాంక్‌బండ్ దగ్గరకు వెళ్లినట్లు టీవీలో వార్తలు రావడం చూశాము. మిగతా వారంతా పోలీసుల ఆధీనంలోనే ఉన్నారు. మేము అక్కడకు వెళ్లలేదు కాని, మా పార్టీ సంఘీభావాన్ని తెలియజేసింది. వెళ్లలేని వాళ్లు ఏదో ఒక పద్ధతిలో ప్రొటెస్ట్ చేసుకున్నారు. This is not the way. ఈ విధంగా, రాష్ట్రం రావణాసురుని కాష్టం లాగా కాలిపోతుంది. దీనింతటికి కారణం ఎవరని ఆలోచిస్తే.. 2004 వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ కామన్ మేనిఫెస్టోను విడుదల చేసినప్పుడు కాని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత విడుదల చేసిన కామన్ మినిమమ్ ప్రోగ్రాంలో చెప్పినట్లు, అప్పుడు రాష్ట్రపతిగా ఉన్న అబ్దుల్ కలాం గారితో రాష్ట్రపతి ప్రసంగంలో తెలంగాణ అంశాన్ని పరిష్కారం చేస్తామని చెప్పినటువంటివి, నాడు, 2007వ సంవత్సరంలో ప్రధాన మంత్రి మిడ్ టర్మ్ అప్రైజల్లో we are yet it అని చెప్పించినవన్నీ ఏమైపోయాయో మాకు తెలియదు. ఇష్యూని నాన్చారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చినా, పుచ్చుకున్నా, ఇచ్చే వాళ్లం మేమే, పుచ్చుకొనేది కూడా మేమే అని పదే, పదే కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పారు, చెబుతున్నారు.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : నాగేశ్వరరావు గారూ, చర్చకు రండి.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, తెలంగాణలో ఉన్న ఆబాలగోపాలం క్రింది నుండి పై దాకా మరీ మాటల రాని వారు చెప్పలేరు కాని, కొద్దిపాటి మాటలు వచ్చిన వారి దగ్గర నుండి చచ్చిపోయే ముసలి వారి దాకా తెలంగాణ రాష్ట్రం కావాలనే అభిప్రాయంతో ఉన్నారు. ప్రిన్సిపుల్ రీత్యా పార్టీ విధానం ప్రకారం, ఐక్యంగా ఉండాలని కోరుకునే వాళ్లు చాలా పరిమితంగా ఉన్నారు. ఎక్కువ మంది తెలంగాణ ప్రాంత ప్రజలు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కావాలని కోరుకుంటున్నారు. సమైఖ్యత గురించి సీమాంధ్ర ప్రజలు ఎలాగైతే ఆందోళన చెందుతున్నారో అదే విధంగా, తెలంగాణ ప్రజలు ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆందోళన చెందుతున్నారు. సమస్యను పరిష్కారం చేయకపోతే ఇంకా పెద్దది చేయడానికే ప్రయత్నం జరుగుతుంటుంది. ప్రతి ఇన్సిడెంట్ మీద బాధాకరమైన ముద్ర పడితే భవిష్యత్తులో చాలా కష్టనష్టాలు వస్తాయి కాబట్టి దీనిని త్వరగా పరిష్కారం చేయాలని ఎక్కడ అవకాశం దొరికినా మా పార్టీ తరఫున పదే, పదే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము. ఎక్కడ అవకాశం దొరికినా దీనిని ఎక్కువ కాలం నాన్చవద్దనీ, ఇప్పటికైనా పరిష్కారం చేయమని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము. తెలంగాణను ఇవ్వడం లేదని ప్రకటించినా కొన్నాళ్లకైనా పొగ చల్లారుతుంది. ఇచ్చారనుకోండి ఎవరి దారి వాళ్లు చూచుకుంటారు. హైదరాబాదు కేంద్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని, హైదరాబాద్ తెలంగాణలో భాగమని మా పార్టీ తీర్మానాన్ని కూడా పాస్ చేయడం జరిగింది. ఇది రెసుడ్యువల్ పార్ట్.

మిస్టర్ ఛైర్మన్ : నాగేశ్వరరావు గారూ, కారణం ఏమైనా, విగ్రహాలను ధ్వంసం చేయడంపై మాట్లాడండి.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, ఆ సంఘటనను మా పార్టీ ఖండించింది. బాధ్యులను శిక్షించాలని కోరుతున్నాం. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా ఉండడానికి, రాష్ట్రం రావణాసురుని కాష్టం లాగా కాకుండా ఉండడానికి అవసరమైన సలహాలను ఈ సందర్భంగా ఇవ్వాల్సిన అవసరం ఉంది. దీనికి కారణం ఏమిటి? 2004, 2005, 2006, 2007, 2008 సంవత్సరాలలోనో లేక ఇంకా ఎక్కువ పార్టీలు ఇవ్వమని చెప్పినప్పుడు కాని ఇచ్చివుంటే ఈ సమస్య పరిష్కారమై ఉండేది. ఇవ్వదలచుకోకపోతే చెబితే సరిపోతుంది. అపోజిషన్ పార్టీలో భిన్నమైన అభిప్రాయాలు ఉన్నాయి. రూలింగ్ పార్టీలో అంతకన్నా ఇంకా

ఎక్కువగా ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీలో ఉన్న అంతర్గత గొడవలే ఈ రోజు ఇక్కడి దాకా తీసుకువచ్చాయి. చివరకు ఎక్కడకు నడిపించాలో అక్కడకి నడిపించాల్సినటువంటి వాళ్లు, ప్రభుత్వాలను మార్చుకుంటూ, లేదా ఇది ఉంటుందా, ఊడుతుందా అనే ఉద్దేశ్యంతో మాకెందుకులే అని హాఫ్ హార్టెడ్‌గా పరిపాలన కొనసాగించడం వల్ల ఈ పరిస్థితి వచ్చింది. దీనికి పరిష్కారం మార్గం తప్పనిసరిగా చూడాల్సిందే. దుర్బుద్ధితో ఇటువంటి సంఘటనలకు కారకులైన వారిని కఠినంగా శిక్షించమని కోరుతున్నాము. దీనికి కారణం ఏమిటనే అంశాన్ని పరిశీలన చేయకుండా, ఏదో కుండ కాల్చి మీద వేసినట్లు చేస్తే, పరిష్కారం దొరకదు. ఇప్పటికైనా పరిష్కార మార్గాన్ని అన్వేషించాలి. అత్యవసర పరిస్థితిని విధించినప్పుడు తుర్క్‌మన్ గేట్ ఏరియాను చూచి వచ్చాం. నిన్నటి సంఘటన కూడా దురదృష్టవశాత్తు అలానే జరిగింది. ఇటువంటి సంఘటనను చూడాల్సి వచ్చినందుకు చాలా బాధగా ఉంది. బాధ్యత అనుకొని ఈరోజు ఉదయం ట్యాంక్‌బండ్ వద్దకు వెళ్లి చూచి రావడం జరిగింది. విచారాన్ని వ్యక్తం చేస్తున్నాను. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రభుత్వం తరఫున తీసుకోవాల్సిన చర్యలను వెంటనే చేపట్టాలి. దీనిని ఇంకా పెద్ద సమస్యను చేసి ఎట్లా కాలపెడదామనే ఆలోచనతో కాకుండా పరిష్కారం వైపు ప్రయత్నం చేస్తే, ఇప్పటికైనా బాగుంటుందని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఇచ్చేది, తెచ్చేది, చచ్చేది మేమే అని కాంగ్రెస్ ప్రభుత్వం అటుంటే, ఎప్పుడు చస్తుందో నాకు తెలియదు కాని, ఎవరినీ చావమని చెప్పను. బ్రతికి కావలసిన దానిని, కోరుకున్న దానిని సాధించడానికే ప్రయత్నం చేయాలని కోరుకునే వాళ్లలో నేను ఒకడిని. ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, నిన్న హైదరాబాద్‌లో తలపెట్టిన మిలీనియం మార్చ్ సందర్భంగా జరిగినటువంటి సంఘటన చాలా బాధాకరమైనది. ముఖ్యంగా, విగ్రహాలను ధ్వంసం చేయడం, మీడియా మీద, నాయకుల మీద, పోలీసుల మీద ఆందోళనకారులు దాడి చేయడం చాలా బాధాకరమైంది. ఎవరిని వదిలి పెట్టలేదు. వీలైనంత మేరకు, ఎవరు దొరికితే వారిమీద దాడి చేసినటువంటి పరిస్థితి వచ్చింది. ప్రజాస్వామ్యయుతంగా ఉద్యమాలు చేయడం సాంప్రదాయం. కాని, ఇటువంటి ఉద్యమాల సందర్భంగా విద్రోహ సంఘటనలు జరగడం చాలా బాధాకరమైన విషయం. నేను దీనిని చాలా తీవ్రంగా ఖండిస్తున్నాను. ఇలాంటి సంఘటనలకు బాధ్యులైన వారిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కోరుతున్నాను. మిలీనియం మార్చ్ కార్యక్రమానికి సంబంధించిన విషయంలో నిర్వాహకులు ముందుగానే కొంత వెసులుబాటును తీసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ట్యాంక్‌బండ్ వద్ద ఒంటి గంట నుండి నాలుగు గంటల వరకు చేస్తామని ప్రభుత్వానికి సమాచారం అందించారు. అందులో కొంతమంది విగ్రహాల ప్రస్తావన తీసుకువచ్చారని అన్నప్పుడు పోలీసులు అక్కడ ఉండాల్సింది పోయి మొత్తం హైదరాబాద్ చుట్టూ మోహరించింది. ఒక్క పురుగు కూడా దూరని విధంగా కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేశారు. ఎక్కడ చూచినా ముళ్ల కంచెలు, బారికేడ్లు, ఎవరైనా యుద్ధానికి వస్తున్నారా అనే అభిప్రాయం కలిగేటట్లు ఆయుధాలు పట్టుకొని ఉన్నారు. మిలీనియం మార్చ్ సందర్భంగా 10లక్షల మందిని హైదరాబాద్ రోడ్ల మీద ఒకేసారి సమీకరించడం ద్వారా నగర జన జీవనాన్ని స్థంభింపచేస్తామని నిర్వాహకులు చెప్పిన మాటను పోలీసులే చేసి చూపించారు. ఒక్క పురుగు కూడా దూరని విధంగా ఎక్కడికక్కడ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఆ విధంగా హైదరాబాద్ నగరంతోపాటు, తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలలో ఎక్కడికక్కడ భయంకరమైన వాతావరణాన్ని సృష్టించారు. దీనికి అంత అవసరం లేదనేది నా అభిప్రాయం. శాంతియుతంగా ప్రదర్శన చేసుకొనే విధంగా, సభ జరుపుకొనేందుకు వాళ్లతో కూర్చొని మాట్లాడితే బాగుండేది. అలా కాకుండా, భయానకమైన వాతావరణాన్ని క్రియేట్ చేశారు. విగ్రహాలను ధ్వంసం చేసినప్పుడు పోలీసులు అక్కడ లేరని చెబుతున్నారు. ఎక్కడైతే పోలీసులు ఉండాలో అక్కడ లేరు. ఎక్కడైతే అవసరం లేదో అక్కడ మాత్రం పెద్ద ఎత్తున మోహరించడం జరిగింది. ఇది ప్రభుత్వం యొక్క ఫెయిల్యూర్‌గా

భావిస్తున్నాను. పెద్దలు పువ్వాడ నాగేశ్వరరావు గారు చెప్పినట్లు, విషయం జోలికి పోకుండా కేవలం పైపైన మాట్లాడడం వల్ల ప్రయోజనం లేదు. తెలంగాణ రాష్ట్రం కోసం సంవత్సరాల తరబడి ఉద్యమాలు నడుస్తున్నాయి. ఉద్యమాల సందర్భంగా అనేక సంఘటనలు జరుగుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర సమస్య చాలా తీవ్రంగా ఉంది. ముఖ్యంగా, కాంగ్రెస్ పార్టీ ద్వంద వైఖరిని అవలంభించడం ద్వారా ఈ సమస్య వస్తోంది. మంత్రివర్గం కూడా తెలంగాణ, సీమాంధ్ర అనే రెండు వర్గాలుగా విడిపోయి పనిచేస్తుంటే పోలీసులు, అధికారులు ఏ విధంగా యాక్ట్ చేయాలి? ఆ విధంగా, ప్రభుత్వంలో, అధికారులలో, ప్రజలలో చీలిక వచ్చే విధంగా వ్యవహరించడానికి కారణం ఎవరు? కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే దీనికి బాధ్యత వహించాలి. శ్రీకృష్ణ కమిటీ నివేదిలోని సిఫారసులను అమలు చేస్తూ, తక్షణం ఈ సమస్యను పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఎలా పరిష్కారం చేస్తారో చేయమనండి. అసలు సమస్యను పరిష్కారం చేయకుండా నాన్చడం వల్ల మరిన్ని సమస్యలకు దారి తీస్తుంది. ఇచ్చేది, తెచ్చేది, చచ్చేది మేమే అని కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు చెబుతున్నారు. ప్రజలను రెచ్చగొట్టకుండా రాజకీయ పార్టీలు స్పష్టమైన వైఖరిని తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. స్పష్టమైన వైఖరిని తీసుకోకుండా, అవకాశవాదంతో విద్యార్థులను, ప్రజలను నాశనం చేస్తున్నారు. అసలు విషయాన్ని మరుగుపరచి, పైపైన మాట్లాడడం వల్ల లాభం లేదు. అసలు సమస్యను పరిష్కరించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

12.50

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా, నిన్న ఛానల్స్‌లో చూసిన వారు, నిన్న, ఈరోజు అక్కడకు వెళ్లి పరిశీలించిన వారు, ఈరోజు పత్రికలు చదివిన వారు, అలాగే యావత్ ప్రపంచంలో ఉన్న తెలుగు వారు సిగ్గుపడే విధంగా, తలవంచుకునే విధంగా, జరిగిన ఈ సంఘటన గురించి మాట్లాడటం కోసం నాకు అవకాశమిచ్చినందుకు మీకు ధన్యవాదాలు.

అధ్యక్షా, నిన్న జరిగిన సంఘటన మన జీవితంలో మర్చిపోలేనిది. చరిత్రను, మర్చిపోకుండా మనం అనేక చర్యలను తీసుకుంటున్నాం. అవి మన దేశంలో ఉన్న తాజ్‌మహల్ కావచ్చు, హైదరాబాద్‌లో ఉన్న చార్మినార్ కావచ్చు, ట్యాంక్ బండ మీద ఉన్న విగ్రహాలు కావచ్చు. ఎన్.టి.రామారావు గారు ఎందుకు ఆ విగ్రహాలను తీసుకొచ్చారో మా వీరభద్రరావుగారు సవివరంగా వివరించారు. నేను మరలా వాటి జోలికి పోదల్చుకోలేదు. అయితే ఒకటి మాత్రం గుర్తు పెట్టుకోవాలి, పింగళి వెంకయ్య గారు ఎక్కడ పుట్టారనేది మనకు ప్రధానం కాదు. మీ యొక్క శిరస్సు పైన రెపరెపలాడుతున్న ఫొటోలోని మూడు రంగులు కావచ్చు, కానీ, మూడు రంగులతో రెపరెపలాడుతున్న జాతీయ పతాకాన్ని రూపకల్పన చేసిన, రూపశిల్పి పింగళి వెంకయ్య గారు వారినేమి చేశారండీ? ఎందుకంటే, ఇది ఆవేశంతో చేసింది కాదు, ఆలోచనతో, దురాలోచనతో చేసింది, ప్లాన్‌గా వచ్చి చేశారు. నిచ్చెనలు, గడ్డపలుగులు, కర్రలు, తాళ్లు పట్టుకొచ్చారు. వారు తెచ్చిన తాళ్లు కూడా నైలాన్ తాళ్లను తీసుకొచ్చారు. ఆ తాళ్లను ఉపయోగించి విగ్రహాలను లాగేశారు. విగ్రహాలకు కులం, మతం, ప్రాంతం ఉండదు. వారు జాతి రత్నాలు – తెలుగు వెలుగులు.

అలాగే, కందుకూరి వీరేశలింగం పంతులు గారి గురించి చూస్తే, వారు ఈ దేశంలో జరుగుతున్న చిన్నారుల, ముక్కుపచ్చలారని పసిబిడ్డల వివాహాలను, బాల్య వివాహాలను నిరసించి, ఆ దిశగా మహిళలకు మేలు చేసిన మహానుభావుడు, ఆయన విగ్రహాన్ని అలాగే, అన్నమయ్య గారి విగ్రహం, అన్నమయ్య అంటే తిరుపతి వెంకటేశ్వర స్వామిని కొలవడం మాత్రమే కాదు, ప్రపంచంలో ఉన్న అనేక ఇతర దేశస్తులు కూడా కొలిచే విధంగా,

ఇతర దేశాలలో కూడా వెంకటేశ్వర స్వామి యొక్క విగ్రహాలను ఏర్పాటు చేసుకొని, దేవాలయాలను నిర్మించుకునే విధంగా కృషి చేసిన వారు. అదేవిధంగా, గుర్రం జాషువా గారు కూడా, వారు ఏదో ఒక ప్రాంతం వాడు, ఒక ప్రాంతంలో పుట్టిన వాడని కాదు. ఆయన ఒక దళిత మహాకవి. ఆ మహాకవి కేవలం దళితులకు, మహిళలకే కాకుండా అనేక మందికి మార్గదర్శకంగా కనువిప్పును కలిగించిన ' గబ్బిలం వంటి కావ్యాలలో ' దేనిని తీసుకున్నా, బ్రహ్మాండమైన కవితలను రాసిన మహానుభావుడు. అంతేకాకుండా, శ్రీ కృష్ణ దేవరాయలు గారి గురించి చూసినట్లయితే, ఈరోజు కర్ణాటకలో శ్రీ కృష్ణ దేవరాయలు మా వాడు అంటున్నారు, మనం కూడా మన వాడు అంటున్నాం. ప్రతి రాష్ట్రంలో, ప్రతి దేశంలో కూడా ఆయన గురించి చరిత్ర ఉన్నది. శ్రీ కృ ష్ణదేవరాయల వారు కూడా ఎంతో మంది కవులను పండితుల్ని కూడా పైకి తీసుకొచ్చిన వ్యక్తి. అటువంటి మహానుభావుడి విగ్రహాన్ని పగులగొట్టారు. మనం ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న వాళ్లుగానీ, కర్ణాటకలో ఉన్న వాళ్లుగానీ మేము ఆరాధించే శ్రీ కృష్ణ దేవరాయల వారి విగ్రహాన్ని మీరు పగులగొట్టారు మేము మిమ్మల్ని పంపించేస్తామంటే ఏమవుతుంది?

అలాగే శ్రీ శ్రీ గారు.. విప్లవ కవిత్వం ఎలా పుడుతుందని పెద్ద మనుషులు ఆయన్ని అడిగితే, ఆయన చెప్పిందేమంటే, ' గుండె మండితే గుండెలో నుంచి వస్తుంది కవిత్వం – కడుపు కాలితే కడుపులోనుంచి వస్తుంది కవిత్వం – పేద వాడి ఆకలి కడుపులోనుంచి వస్తుంది – మోసపోయిన కుర్రవాడి గుండెలో నుంచి వస్తుంది కవిత్వం' అని చెప్పారు. అటువంటి శ్రీ శ్రీ గారి విగ్రహాన్ని పాడు చేశారు. ఆ రోజున శ్రీ నారాయణ రెడ్డి గారు ఎంతో ఆలోచించి, ఎంత చక్కగా రాసారు! అయన ఎక్కడ పుడితేనేమి, మరలా అలాంటి పదాలు వారు రాయగలరా? అలాంటి విగ్రహాలను మరలా ఏర్పాటుచేయగలరా? ఆ రూపం మరలా రాగలదా? ఆ స్ఫూర్తి మనకు ఉండగలదా? ఆ విగ్రహాలను ధ్వంసం చేసే హక్కు వారికి ఎవరిచ్చారు? ఇది ప్లాన్‌గా జరిగింది, గవర్నమెంటు చూస్తుండగా జరిగింది. ఇది పోలీసుల వైఫల్యమా? హోం మినిస్టర్‌గారి వైఫల్యమా? ముఖ్యమంత్రిగారి వైఫల్యమా? ప్రభుత్వం వైఫల్యమా? అనేది నిర్ణయించుకోవాలి. వాళ్లు అధికారంలో ఉన్న వాళ్లు కాబట్టి, ఎలా జరిగిందనేది ఆలోచించాలి.

మిస్టర్ ఛైర్మన్ : పాలడుగు వెంకటరావు గారూ..

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అక్కడకు వచ్చింది 15 వేల మంది కూడా లేరు. ప్రక్కన కల్యాణ మండపంలో అంతకు ముందు పెళ్లయిన వాళ్లకు దొంగ పెళ్లి చేసి, పోలీసులు అక్కడకు వెళ్లకుండా, ఆర్య సమాజం పెళ్లని వాళ్లు చెబితే చూస్తూ ఊరుకొని, దానిని నమ్మి వెనక్కి వచ్చేశారు. ఆ కల్యాణ మండపంలో నుంచి ఒకేసారి, తాగేసి తందనాలాడుకొంటూ వచ్చి పత్రికల వాళ్లను కొట్టడం, టీవీ–9కి సంబంధించిన కవిత అనే అమ్మాయిని కొట్టడం, ఆ అమ్మాయి తెలంగాణ అమ్మాయి. సినిమాలలో చూపించినట్లు అసభ్యంగా ప్రవర్తించడం, అది ఎంత వరకు సమంజసం? ఏ పత్రికలైతే తెలంగాణ వాదాన్ని తీసుకొచ్చాయో, ఏ పత్రికలైతే పదే పదే కేసీఆర్ తుమ్మినా కోదండరామ్ దగ్గినా చూపించాయో, అదే పత్రికల పైన దాడి చేయడం సమంజసమా? ఏ పత్రికలైతే తెలంగాణ వాదాన్ని పదే పదే ప్రపంచానికి చూపించాయో, అదే పత్రికల మీద ఈ విధంగా దాడి చేయవచ్చునా? ఆ పత్రికల వాళ్లు ఏమి చేశారు? ఇప్పుడే వెళ్లి వారిని పరామర్శించి వచ్చాం. 104 డిగ్రీల జ్వరంతో ఆ పిల్ల వాడున్నాడు. ఒక పిల్లవాడిని కడుపులో కాలితో తన్నారంట, అలాగే కవిత అనే అమ్మాయి తలెత్తుకోలేక ఎవరికీ కనిపించకుండా ఉన్నదంట. పత్రికల వాళ్లు వారిని ఏమి చేశారండీ? పత్రికల మీద, మీడియ వారి మీద, యాంకర్ల మీద ఈ విధంగా దాడి చేసిన దానిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. వారు

నష్టపోయిన కెమేరాలను కొనివ్వాలి, వారికి నష్ట పరిహారం చెల్లించాలి. ప్రభుత్వమే ఆ నష్టపరిహారాన్ని భరించాలి. ఆ విగ్రహాలను మరలా పునరుద్ధరించాలి. ఈరోజు యావత్ తెలుగు జాతి మొత్తం బాధపడుతున్నది. దయచేసి మీరొక్కసారి ఆలోచించమని ప్రార్థిస్తున్నాను.

శ్రీ పాలడుగు వెంకటరావు (కృష్ణా) : అధ్యక్షా, అందరూ పెద్ద మనుషుల్లాగా, మేమందరం వారిని ఖండిస్తున్నామని చెప్పే ధోరణి మన హౌసులో ఉన్నది. సమస్య ఎప్పుడు వచ్చినా ఇటువంటి ధోరణే కనిపిస్తుంది. నేను ఆ ధోరణితో ఏకీభవించదలచుకోలేదు. జరిగిన తరువాత ఏడవటం వలన ఉపయోగం లేదు. కానీ, నేను తమరి దృష్టికి రెండు మూడు విషయాలను తీసుకువస్తున్నాను. మీరు, స్పీకర్‌గారు గవర్నర్‌గారు ఉన్నప్పుడు జరిగిన ఘటన..

ఛైర్మన్ : ఆ సంఘటన పాతది.

శ్రీ పాలడుగు వెంకటరావు : అధ్యక్షా, దానికి దీనికి సంబంధం ఉంది. నేను ఎవరినో తృప్తి పరచడానికి మాట్లాడటంలేదు. తెలంగాణ సమస్య అనేది, అది ఒక జాతీయ సమస్యగా, తెలుగు ప్రజల సమస్యగా, జానారెడ్డిగారి దగ్గర నుంచి, నిన్న దెబ్బలు తిన్న కె.కె వరకు పెద్దలదాకా ఢిల్లీలో ఉంది. దానికి పరిష్కార మార్గాలు ఎంత తొందరగా దొరుకుతాయి, ఏ రకంగా పరిష్కారం చేస్తామనేది పెద్దలందరి మనస్సుల్లో, అన్ని రాజకీయ పార్టీల మనస్సుల్లో ఉంది. దానిని ఎవరూ తప్పు పట్టడం లేదు. తెలంగాణ అడిగినందుకు ఏ ఒక్కళ్లు తప్పు పట్టడం లేదు. తెలుగు ప్రజలు రెండు రాష్ట్రాలైతే ఎవరు తప్పు పట్టడం లేదు. కానీ, దానిని ఏ రకంగా చేసుకుంటారు, ఎప్పుడు చేసుకుంటారనేది, అది ఓపెన్‌గా ఉంది. అది జానారెడ్డిగారి చేతిలో ఉంది, లేక జనార్థన్ రెడ్డి గారి చేతిలో ఉంది, లేక మీ చేతిలో ఉంది, కె.కె చేతిలో ఉంది అలాగే ఢిల్లీలో ఉన్న పెద్దల చేతిలో ఉంది, ఒక్క సోనియా గాంధీ గారి చేతిలో మాత్రమే లేదు. ఆ మాటను నేను ఖచ్చితంగా చెప్పగలను. సోనియా గాంధీ గారి చేతిలో లేదు. కారత్‌గారి చేతిలో ఉంది, బర్ధన్ గారి చేతిలో ఉంది, అక్కడున్న వాజ్‌పాయ్ గారి చేతిలో ఉంది, లేక అద్వానీగారి చేతిలో ఉంది, సుష్మాస్వరాజ్ గారి చేతిలో ఉంది. మొత్తం దేశంలో ఉన్న అనేక పార్టీలకు సంబంధించిన పెద్దల చేతిలో ఉంది, వారిని చేయమనండి. ఇక్కడ కాదు, అక్కడ చెప్పమనండి, ఎవ్వరికీ అభ్యంతరం లేదు.

కానీ దానిని అడ్డం పెట్టుకొని, ఇన్ని సంవత్సరాలుగా ఉద్యమం నడుపుతున్న వ్యక్తుల్ని మనం సహించవచ్చా? లేదా అనే సమస్యను ఇక్కడ తేలాల్సిన అవసరాన్ని ముందు పెట్టుకొని, నిన్న జరిగిన ఘటనను ఖండిస్తున్నానంటే, మీ మీనింగ్ ఏమిటని అడుగుతున్నారు. రేప్రొద్దున పరిస్థితి ఏమిటని అడుగుతున్నారు? ఈ కోదండరాముకు హక్కుందా? టీఆర్ఎస్ వారు ఈ ప్రజల్ని ఈ విధంగా హింస పెట్టడానికి హక్కుందా? సమస్యను ఒప్పుకొని పెద్దలందరం సమస్యను పరిష్కరించమని కోరుతున్నాము. కానీ, కోదండరాము మిలీనియం మార్చ్ అనే పేరుతో, చైనాలో చదివి ఉండొచ్చు, చదివాడో లేదో నాకు అనుమానం వస్తోంది.

1.00pm

ఆయన ప్రొఫెసర్ అని అంటున్నారు, పది నెలలనుండి జీతాలు తీసుకుంటున్నారు, కాలేజీకి వెళ్లరు. దీనికన్నా మనం నెహ్రూ స్టాట్యూ దగ్గర ఉరి తీసుకోవడం బెటర్ సార్. పడిపోయిన విగ్రహాలు కాదు ఇక్కడ .....

మిస్టర్ ఛైర్మన్ : శాంతంగా మాట్లాడండి. ఆవేశం వద్దు. మీ ఆరోగ్యరీత్యా నిదానంగా మాట్లాడండి.

శ్రీ పాలడుగు వెంకట్రావు : ఈ కోదండరాంకు ఏమి హక్కు ఉందని అడుగుతున్నాను. రాష్ట్రాన్ని మొత్తాన్ని ఈ విధంగా నడిపి ఈ విధంగా హింసించే హక్కు ఉందా?

మిస్టర్ ఛైర్మన్ : దయచేసి ఎవరి పేర్లు తీయవద్దు.

శ్రీ పాలడుగు వెంకట్రావు : మొత్తం రాష్ట్రాన్ని అల్లరి చేసి హింసించే హక్కు వారికి ఎవరు ఇచ్చారు? కెసిఆర్ నాయకుడు సరే, కానీ ఈ రోజున పది రోజులకు, నెలరోజులకు కోదండరాం ఏదో ఒక సమస్యను సృష్టించి, ప్రశాంతంగా సమస్యను చర్చించకుండా హింసను తీసుకువస్తున్నారు. మొన్నటికి మొన్న గవర్నరు మీద దాడి జరిగింది. సరే నా మీద కూడా జరిగింది. ఫరవాలేదు, నేను చావడానికైనా సిద్ధమే. నాకు ఇబ్బంది లేదు. కోదండరాం లాంటి ఫాసిస్ట్ చేతుల్లో రాష్ట్రం ఈ విధంగా ఉండడం భావ్యం కాదు. మిలీనియం మార్చ్ అన్నారు, వారంతా కూర్చొని మాట్లాడుకోనవసరం లేదా? ఒక కమిటీ వేసుకోవలసిన అవసరం లేదా? డిసిపికి, ముఖ్యమంత్రికి చెప్పవలసిన అవసరం లేదా? ఈ రకంగా విగ్రహాలు పడగొట్టడం మాత్రం సరైన విధానం కాదు. కోదండరాం గానీ, టిఆర్ఎస్ గానీ ఎవరైతే, ఈ దుర్మార్గానికి ఒడిగడుతున్నారో, తెలుగు జాతిలో చిచ్చు పెడుతున్నారో, వారిని సహించేది లేదు. వీరు ఎవరినైతే బెదిరించాలనుకుంటున్నారో ఏ హింసకు పాల్పడుతున్నారో దానిని ఖండించకపోతే చాలా ప్రమాదకరం. గవర్నర్‌ను హింసించిన రోజునే సీరియస్ యాక్షన్ తీసుకుంటే నేడు ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదు. ప్రజాస్వామ్యంలో హింసకు తావు లేదు. ఈ విషయం ఎక్కడో ఒకచోట తేలిపోవాలి. హింస లేకుండా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలి. హింస లేకుండా ఈ విషయాన్ని పరిష్కరించుకోవడానికి సిద్ధంగా ఉన్నాము, కానీ కోదండరామ్‌ని, కెసిఆర్‌ని, ఆయన కొడుకుని కవితని,భరించడానికి సిద్ధంగా లేమని మనవి చేస్తున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు ( తూర్పుగోదావరి ) : అధ్యక్షా, నిన్నటి రోజు తెలంగాణా జెఎసి ఆధ్వర్యంలో పిలుపునిచ్చిన మిలియన్ మార్చ్ సందర్భంగా ట్యాంక్‌బండ్‌పై జరిగిన హింసాయుత కార్యక్రమాన్ని చూసి మనసు వికలించింది. ఆ సంఘటన తెలుగుజాతి సిగ్గుతో తలదించుకునే ఘోరకలిగా నేను అభివర్ణిస్తున్నాను. తెలుగుజాతికి మణిహారాలుగా 1986, నవంబరు 1వ తారీఖున ఆవిష్కరింపబడిన ఆ మూర్తులు మహోన్నతమైన వ్యక్తులు. తెలుగుజాతి పథ నిర్దేశకులై, ధృవతారలుగా వెలుగొందిన మూర్తులను ఆవిష్కరించిన సందర్భంగా యావత్ తెలుగు జాతి పార్టీలకతీతంగా అభినందించారు. అటువంటి మహనీయుల విగ్రహాలను ధ్వంసం చేసిన తీరును చూస్తే మనసు ఎంత బాధపడిందో వర్ణనాతీతం. సమాజం దీనికి వత్తాసు పలుకుతుందా? విచక్షణారహితంగా వారు చేసినది దారుణం. ఆ మూర్తులను చూస్తుంటే మనకు ఒక స్ఫూర్తి కలుగుతుంది. వర్తమానానికి ప్రేరణనిస్తూ, భవిష్యత్తుకు మంగళ హారతులు పలికే ఆ మహనీయుల మూర్తులు మన హృదయాలలో చిరస్థాయిగా ఉంటాయి. రాబోయే తరాలకు వారు చేసిన సేవలు అద్భుతమైన బాటలు అందించాయనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. అటువంటి వ్యక్తుల శిలావిగ్రహాలను ధ్వంసం చేయడం ఇది ప్రీ ప్లాన్డ్‌గా జరిగిందనడంలో ఎటువంటి సందేహం లేదు. నేను పోలీసులను కూడా తప్పు పట్టడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకున్నది. ఇటువంటి చర్యలు తీసుకున్నప్పటికీ కొన్ని అసాంఘిక శక్తులు విగ్రహాలను పగులగొట్టడంలో ముందే ప్లాన్ చేసుకున్న సంఘటన ఇంతకుముందు మన మిత్రులు చాలామంది చెప్పారు. ఆ ప్రాంతంలో దొంగ పెళ్లి పేరుతో వందలాది మందిని కావలసిన సామగ్రితో అక్కడకు తీసుకువచ్చి,

ఈ విధంగా చేయడం జరిగింది. దీనిని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. దానికి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని రాష్ట్రప్రభుత్వానికి నేను తమ ద్వారావిజ్ఞప్తి చేస్తున్నాను.

పాత్రికేయుల విషయానికి వస్తే – వారేమి పాపం చేశారని వారిని కూడా హింసించారో నాకు అర్థం కావడం లేదు. మనందరకూ రాజకీయంగా, సామాజికంగా ప్రేరణ ఇచ్చేటటువంటి విలేఖరులను హింస పెట్టి ప్రాంతాలకు అతీతంగా పనిచేసేవారిపై ఈ విధంగా చేయడం అమానుషం . టి.వి.9 ఛానల్‌లో, కవిత అనే విలేఖ రి వరంగల్ వాసి అని చెబుతున్నప్పటికీ వారు చేసిన దమనకాండ సభ్యసమాజం తలదించుకునే విధంగా ఉన్నది. అదేవిధంగా, నాలుగైదు వీడియో కెమెరాలు పాడైపోయాయి. ఒక ఇరవైమంది ఫోటోగ్రాఫర్లని పలకరించినప్పుడు వారి ఆవేదన మమ్మల్ని కలచివేసింది. అమాయకులైన పాత్రికేయుల కెమెరాలను ధ్వంసం చేయబడ్డాయి. వారికి ప్రభుత్వం కాంపెన్సేట్ చేయాలని మనవిచేస్తున్నాను. రాష్ట్రంలో ఇటువంటివి పునరావృతం కాకుండా చూడడం పోలీసు యంత్రాంగం, రాష్ట్రప్రభుత్వం, ప్రజల యొక్క బాధ్యత అని మరోసారి మనవి చేసున్నాను. నిన్న జరిగిన ఈ దుర్ఘటనపై, తెలుగు జాతి సిగ్గుపడే విధంగా జరిగిన ఈ విషయంపై మన ప్రాంతమే కాదు, మన పక్క రాష్ట్రాలనుండి కూడా అనేకమంది ఫోన్లు చేస్తున్నారు. ఇటువంటి పరిస్థితులలో రియాక్ట్ కావలసిన పరిస్థితి ఉన్నదని నేను మనవి చేస్తున్నాను.

మ. 1.10

ఇటువంటి సంఘటన రాబోయే రోజులలో జరగకుండా చేయడానికి, ఈ రాష్ట్రప్రభుత్వం కూడా చిత్తశుద్ధితో, అంకిత భావంతో పనిచేస్తున్నది. నిన్న జరిగిన దానికి రాష్ట్ర ప్రభుత్వాన్ని కూడా నేను ఏవిధంగానూ తప్పుపట్టడం లేదు. కొన్ని సార్లు పోలీసులు చర్యలు తీసుకున్నప్పటికీ ఆ చర్యలు వారికి అందకుండా, beyond the limits sometime it happens ఇటువంటి పరిస్థితులలో దీనిని ప్రోత్సహించినవారిని, ఈ ఘోరకలికి కారకులైనవారినందరినీ ఖచ్చితంగా గుర్తించి, శిక్షించవలసిన అవసరం ఉందని తెలియజేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను, జైహింద్.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అంతా మీరే చేశారు...

శ్రీ పాలడుగు వెంకట్రావు : అధ్యక్షా, ఇటవంటి మాటలు, ఈ భాషే చాలా ప్రమాదకరమ్మైనటువంటిది. నూటికి నూరుపాళ్లు...

శ్రీ చేరుపల్లి సీతారాములు : అంతటికీ కాంగ్రెసే కారణమంటున్నాను...

(అంతరాయం)

SRI PALADUGU VENKATA RAO : You are on the wrong side...

మిస్టర్ ఛైర్మన్ : సీతారాములు, మీరు కామెంట్ చేస్తారు, మళ్ళీ నోరు నొక్కుతారు అంటారు, relevant to talk now?

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, మేము చాలా స్పష్టమైన వైఖరితో ఉన్నాము.

శ్రీ పాలడుగు వెంకట్రావు : గూర్ఖాలాండు కు సంబంధించి...

(అంతరాయం)

MR. CHAIRMAN : I am not allowing, nothing will go on record.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : (శ్రీ చేరుపల్లి సీతారాములను ఉద్దేశించి) మీకు అంత ఆవేశం ఉంటే, మీరు బయటకు వెళ్ళి మాట్లాడుకోండి... ఎప్పుడేం మాట్లాడాలో తెలియదు, is it relevant to take up this matter now? We are not deciding here at this point of time. Subject matter is different.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ (తూర్పుగోదావరి) : "ఇచ్చోటనే సత్కవీంద్రుల కమ్మని కలములు మట్టిలో కలసిపోయెనని" శ్రీ గుర్రం జాషువా గారు హరిశ్చంద్ర నాటకంలో కాటికాపరి సన్నివేశంలో హరిశ్చంద్రుని మాటలుగా వ్రాశారు. నిన్నటిరోజున జాషువాగారి విగ్రహం నేల కూలింది. తమ కలం ద్వారా సమాజంలో మార్పు తీసుకుని వచ్చే పాత్రికేయుల కలం కూడా నేలకొరిగింది. ఇటువంటి దుర్గతులను మనం చూడడమనేది తెలుగుజాతి చేసుకున్న దౌర్భాగ్యమని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను అధ్యక్షా. తెలంగాణావాదం గురించి గానీ, సమైక్యవాదం గురించిగానీ నేను మాట్లాడదల్చుకోలేదు. ఎవరివాదన వారిది. అంతిమంగా నిర్ణయం జరుగుతుంది. అయితే, ఈ లోపలే మనలోమనకు ఆవేశకావేశాలు పెరిగేలాగా, రాగద్వేషాలు పెరిగేలాగా, జాతి ఔన్నత్యం కోసం, జాతి గౌరవాన్ని ప్రపంచదేశాలముందు సగర్వంగా నిలబెట్టేలా కృషి చేసినటువంటి మహనీయుల విగ్రహాలు, ప్రాతఃస్మరణీయమైనటువంటి విగ్రహాలను, నిత్యం మనకు స్ఫూర్తినిచ్చే విగ్రహాలను నేల కూల్చడమంటే మనలను మనం ఆత్మహత్య చేసుకున్నంత పాపమని నేను మనవి చేస్తున్నాను. రాజకీయమనేది మన వాదనలను, మన విధానాన్ని తెలియచేసుకోవడానికి వినియోగించుకోవాలి గానీ, ఈ జాతి కోసం అహరహం కృషి చేసినటువంటి మహానుభావుల విగ్రహాలను నేలకూల్చడమనేది కుసంస్కారం. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు దీనిని వ్యతిరేకించవలసిన అవసరం నేడు ఉన్నదని నేను మనవి చేస్తున్నాను. తీవ్రంగా తూర్పారపట్టవలసిన అవసరం ఉన్నది. దీనిని ఎవరు సపోర్టు చేస్తున్నారో, వారు దీనిని గ్రహించి పరివర్తన చెంది ఖచ్చితంగా దీనిని ఖండించాలని, ప్రజాస్వామ్య దేశంలో ఉన్న పౌరుడిగా నేను కోరుతున్నాను. ముఖ్యంగా ఇవాళ మనం స్వేచ్ఛాయుత వాతావరణంలో ఉన్నామంటే మనకు ఈ అవకాశాన్నిచ్చిన మహానుభావుల ద్వారా ఆ అవకాశం పొందామని అనందించాలి గానీ, వారి విగ్రహాలను నేల కూల్చి ప్రజాస్వామ్యానికి విఘాతం ఎవరైతే చేశారో, వారిని కఠినంగా శిక్షించి , అలాంటి విగ్రహాలను కన్నెత్తి చూసే వీలు లేకుండా చేస్తే తప్ప, ఇటువంటి దౌర్భాగ్యానికి అంతు ఉండదని నేను మనవి చేస్తున్నాను.

పోలీసులకున్న సమస్య వారికుంది. ఇదొక సున్నితమైన సమస్య . ప్రభుత్వం స్పందించినప్పటికీ, ఎవరి చేతుల్లో లేకుండా అక్కడ కంట్రోల్ చేసే పరిస్థితి లేనటువంటి సందర్భంలో పోలీసులను కూడా నిందించడం తగదు. వారికున్న పరిమితులు, పరిధులు వారికున్నాయి. ఎందుకంటే ఒక్కొక్క ఉద్యమానికి ఒక్కొక్క స్ట్రాటజీ తీసుకువస్తున్నారు. అందువల్ల పోలీసులు చేసిన దానిని ప్రత్యేకంగా నిందించనవసరం లేదు. అసలు

ఇటువంటి పరిస్థితులలో మనలోనే పరివర్తన రావాలి, మానవ సమాజంలో పరివర్తన రావాలి. నిన్న జరిగిన సంఘటనపై మన మానవజాతి రత్నాలైనటువంటి మహానుభావులకు మన జాతి తరఫున క్షమాపణ చెప్పుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

డా. కె. నాగేశ్వర్ ( మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ) : అధ్యక్షా, ఇది ఆవేశాలకు సమయం కాదు, ఆవేదనకు సమయం. ఎందుకన్నానంటే, ఒక సంఘటన జరిగినప్పుడు అది తప్పు అయినప్పుడు, రాగ ద్వేషాలకు అతీతంగా దానిని తప్పు అని చెప్పగలిగే స్టేట్స్‌మెన్ షిప్ లీడర్లకు ఉండాలి. నిర్మొహమాటంగా, బేషరతుగా నిన్న జరిగిన సంఘటనను అందరమూ పూర్తిగా ఖండించాలి.

(సభ్యుల హర్షధ్వానాలు)

అది విగ్రహాల విధ్వంసమైనా, మీడియాపై దాడి అయినా సరే తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉన్నది. నేను గతంలో ఇదే హౌజ్‌లో మాట్లాడాను – భౌతిక దాడులపైనా, అరాచకత్వంపైనా ఎవరికీ గుత్తాధిపత్యం ఉండదు. వీటిని సమాజం అంగీకరిస్తే, అది సమాజాన్నే తినేస్తుంది. నిన్న జరిగిన సంఘటనపై బయట చర్చలు జరుగుతున్నప్పుడు, ప్రాంతాల వారీగా చర్చకు తీసుకువస్తున్నారు. ఇది తెలంగాణా ప్రజల సంస్కృతి కూడా కాదు. నిజాం రాక్షస పాలనకు గోరీ కట్టిన తెలంగాణా ప్రజలు, గోల్కొండ ఖిల్లాను ధ్వంసం చెయ్యలేదు అధ్యక్షా. దానిని ఇప్పటికీ ఒక చారిత్రక కట్టడంగా గౌరవిస్తున్నారు. నిజాం నివసించిన భవనాలను పురావస్తు కట్టడాలుగా భావించి గౌరవిస్తున్నారు. సమ్మక్క సారక్కలను దేవతలుగా పూజిస్తున్నటువంటి తెలంగాణా గడ్డపైన, వారిపై యుద్ధం జరిపిన కాకతీయులను కూడా గౌరవిస్తున్నారు. అందువల్ల ఇది తెలంగాణా ప్రజల సంస్కృతికాదు, తెలుగు ప్రజల సంస్కృతి కాదు. కొంతమంది ఉన్మాదుల చర్యలను larger picture లో చూడకూడదు. వారిని ప్రజలనుండి isolate చేసి చూడాలి తప్ప దానికి legitimacy ఇచ్చే రీతిలో ఎక్కడా ఎప్పుడూ మాట్లాడకూడదు. ఎందుకంటే నిన్న కూలిన ఏ ఒక్క విగ్రహమూ ఏ ఒక్క ప్రాంతానికి చెందినవారు కాదు, ఆ మాటకు వస్తే, ఒక్క భాషకు చెందిన వారు కూడా కాదు. బ్రహ్మనాయుడు గానీ, గుఱ్ఱం జాషువా గానీ ఏ ఒక్క ప్రాంతానికి చెందినవారు కారు. 'పక్కవాడి క్షుద్బాధ చూసి పది పైసలు ఇవ్వరా'? అని ప్రశ్నించిన జాషువా ఏ జిల్లాకు చెందినవాడు అధ్యక్షా? ఏ ప్రాంతానికి చెందినవాడు? 'కోటి లింగాలు కొట్టుకుపోయినా వీరేశలింగమొకడు మిగిలెను చాలు' అని తెలుగు జాతి మొత్తం కందుకూరి వీరేశలింగం గారిని చూసి గర్వించింది.

(సభ్యుల హర్షధ్వానాలు)

'ఏడుపదాలే ఏడుకొండలై వెలిసిన కలియుగ విష్ణుపదం' అంటూ అన్నమాచార్యులు తిరుమలేశుని కొలిచిన తీరు ప్రతి గుండెలో భక్తి రసాన్ని నింపింది. అందువల్ల ఇటువంటి మహనీయులను ఈ రోజు ఉన్నటువంటి పరిస్థితులతో పోల్చడం న్యాయం కాదు. శ్రీ కృష్ణ దేవరాయలు గానీ, పలనాటి బ్రహ్మనాయుడు గానీ ఒక్కొక్కరికీ ఒక్కొక్క చరిత్ర ఉన్నది. ఆ చరిత్ర అందరి చరిత్ర. సమస్త మానవాళి చరిత్ర. వారు తెలుగు జాతి సంపద కూడా కాదు, జాతి సంపద, ప్రపంచ మానవాళి సంపద. అందువల్ల అటువంటి మహనీయులకు జరిగిన అవమానం, అది కూడా తమను తాము రక్షించుకోలేని విగ్రహాలపై దాడి చేయడం పిరికితనమే అవుతుంది తప్ప ధైర్య సాహసం కాదు.

(సభ్యుల హర్షధ్వానాలు)

'బాన్చన్ కాల్మొక్తా దొరా ' అన్న బీద రైతాంగాన్ని, విప్లవ పోరాటంవైపు నడిపిన తెలంగాణా గడ్డపైన పౌరుష ప్రతాపాలను చూపాలి గానీ, పిరికితనం చూపకూడదు. అందువల్ల దయచేసి దీనిని ప్రాంతాలవారీగా చూడకూడదు. దీనిని అందరమూ ఖండించాలి.

మ.1.20

దీనిపైన పూర్తిగా ఏకాభిప్రాయం వుండాలి. అయిదే అదే సమయంలో ఈ బాధతో, ఈ ఆవేదనతో 1, 2 అంశాలు మాత్రం చెప్పాలి. నిన్న జరిగిన మిలీనియం మార్చ్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ఖచ్చితంగా పొరపాటు పద్ధతిలో హాండిల్ చేసింది, మిస్‌మానేజ్ చేసింది. ఎందుకంటే వారిని అనుమతించి వుండాల్సింది. షరతులు పెట్టి అనుమతించాల్సింది. లీడర్‌షిప్‌ను అకౌంటబుల్ చేయాల్సింది, కోర్టులు, మానవహక్కుల సంఘాల వారి సహకారాన్ని తీసుకుని వుండాల్సింది.

ఎందుకంటే, మొన్న 48 గంటల బంద్ పీస్‌ఫుల్‌గా జరిగింది. రెయిల్ రోకో పీస్‌ఫుల్‌గా జరిగింది, ఉస్మానియా యూనివర్సిటీలో సభ పీస్‌ఫుల్‌గా జరిగింది. ప్రభుత్వం 144 సెక్షన్‌ను విధించింది. కాని ప్రజలను ఆపగలిగారా ? నాయకులను నిర్బంధించి, ప్రజలను పంపించడమనేది ఏ విధంగా తెలివైన పని అధ్యక్షా ?

చివరిగా, మనం అవునన్నా కాదన్నా, కొంతమందికి కోపం రావచ్చు, కాని ఈ అంశంపైన రాజకీయ పార్టీలు బౌలర్లుగా, బ్యాట్స్‌మన్‌గా, ఫీల్డర్‌గా, అంపైర్‌గా, స్పెక్టేటర్‌గా అన్ని రోల్స్ మేమే ప్లే చేస్తామంటే అది క్రికెట్‌లోనూ సాధ్యం కాదు, నిజ జీవితంలోనూ సాధ్యం కాదు. ఇప్పటికైనా రాజకీయ పార్టీలు ఒక ఖచ్చితమైన స్టాండ్ తీసుకోవాలి. అందులో అధికారంలో వున్న పార్టీ, It cannot enjoy the luxury of indecision.

నిర్ణయం తీసుకోలేని ఒక విలాస అవకాశాన్ని వారు వినియోగించుకుంటున్నారు. అధికారంలో వున్న రాజకీయ పార్టీ అట్లా ప్రవర్తిస్తే, అన్ని పార్టీలూ ప్రవర్తిస్తాయి. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం నాన్చుడు ధోరణి విడవకపోతే ఈ సమస్య మరింత తీవ్ర రూపం దాల్చే ప్రమాదముంది.

(ఈ దశలో మైకు కట్ చేయబడింది)

SYED ALTAF HYDER RAZVI (Hyderabad) : Sir, yesterday we witnessed a lot of violent incidents in the City of Hyderabad. In this regard, I would like to state that this is a high time for the Central Government to take a right decision on the Report submitted by the Justice B.N. Sri Krishna Committee. In respect of the situation prevailed in the State, our M.I.M Party had already ventilated its opinion before the Sri Krishna Committee and submitted a detailed report to it and as such we appeal through you to the Government of India to take a proper decision and thus put an end to the on-going agitations in the State of Andhra Pradesh. I would further like to submit that the City of Hyderabad has got its own history for the last 400 years and several generations had toiled to build this City in all walks of life including all types of culture and religions. Today, the people who are residing in Hyderabad are undergoing serious tensions and threats besides causing slump in the economy. Unnecessarily this issue has been prolonging and to restore the peace and order in the State, I once again appeal to the Union Government to take a

decision in an expeditious manner over the report submitted by the Sri Krishna Committee Report.

آج جو حالات شہر حیدرآباد میں ہے صاحب، عام آدمی اس سے متاثر ہو رہا ہے۔ عام آدمی جو روزانہ صبح اٹھ کر چھوٹا موٹا کام کر کے کماتا ہے آج اس کا گھر چلنا مشکل ہو رہا ہے شہر حیدرآباد میں۔ میں یہ کہنا چاہ رہا ہوں کہ اس معاملہ کو prolong کیا جا رہا ہے جس کی وجہ سے کئی قسم کے حالات پیدا ہو رہے ہیں مثلاً شہر حیدرآباد میں جو investment آ رہا ہیں اور جو investment پچھلے سے تھا وہ بھی shift ہوتا جا رہا ہے اور نیا business نہیں آ رہا ہے۔ ان حالات میں اگر تلنگانہ کے لئے جو شری کرشنا کمیٹی کے جو recommendations ہیں اگر اس کو address نہیں کیا جائیگا اور اس میں فیصلہ فوری طور پر نہیں لیا جائیگا تو حالات بد سے بدتر ہوتے چلے جائنگیں۔ کل کا incident جو ہوا شہر حیدرآباد میں ساری دنیا نے دیکھا، آج حیدرآباد میں جو چیزیں ہو رہی ہے جس قسم سے شہر کو hostage کی حیثیت سے بنا دیا جا رہا ہے، میں کہنا چاہتا ہوں کہ اس معاملہ میں جتنے بھی social responsible لوگ ہے تمام افراد نے اس کا condemn کیا ہے اور میں بھی اپنی جماعت کی جانب سے یہ voilence incidents کا condemn کرتا ہوں اور میں حکومت سے یہ مطالبہ کرتا ہوں کہ ایسے voilence incidents کے خلاف action لیا جائے۔

Law and Order should be maintained at any cost. This is the Democracy as such everyone has equal right to protest and to put forth their voice. But, it does not mean that violent incidents should happen. The City of Hyderabad is being questions for every now and then for such reasons.

آج Central Government کو چاہئے کہ جلد از جلد اس میں کوئی فیصلہ لے ورنہ حیدرآباد کے حالات بد سے بدترین ہوتے چلے جائنگیں۔ آخر میں میں یہ کہنا چاہوں گا کے جلد از جلد کوئی فیصلہ لیا جائے اور جو voilence incidents ہو رہے ہیں میں اس کا condemn کرتا ہوں۔

The anti-social elements who had resorted to such vandalism in the recent past, should be identified, should be booked and they should be severely and sternly punished as per the law of the land. In this regard, I urge the State Government that as it is its bounden duty to protect the lives and properties of both the state as well as of the citizens.

Thank you very much for having given me this opportunity to say a few words.

శ్రీ షేక్ హుస్సేన్ (కడప) ః నిన్న ట్యాంక్ బండ్ మీద జరిగిన విగ్రహ విధ్వంసాన్ని, పాత్రికేయులపై జరిగిన దాడిని బాధాతప్త హృదయంతో ఖండిస్తున్నాను. ఈ సందర్భంగా ఆంధ్రుల ప్రాభవ వైభవాన్ని వీరికందరికీ గుర్తు చేయదలచుకున్నాను. ఒక మహా కవి అంటాడు,

కనిపింపదే నేడు కాకతీయ ప్రాజ్య సామ్రాజ్య జాతీయ జయపతాక,
వినిపింపదే నేడు విజయనగర రాజ సభలోని విజయ దుందుభుల మోత
చెలగదే నేడు బొబ్బిలి కోట బురుజుపై తాండ్ర పాపయ్య తళత్తళల బాకు
నిప్పచ్చరంబయ్యెనే నేడు వీర పలనాటి యోధుల సింహనాదుల లక్ష్మి

చెక్కు చెదరని, ఏనాడు మొక్కవోని ఆంధ్ర పౌరుషంబు ఇప్పుడు అధ్వాన్నమయ్యె,
తిరిగి ఒక మారు వెనుకకు మరలి జూచి, దిద్దుకోవమ్మ బిడ్డల తెలుగుతల్లి.
ఘంటాన కవితను కదం తొక్కించిన నన్నయ్యభట్టులీనాడు లేరు
అంకాన వాణిని ఓదార్చి జోలలు పాడిన పోతనామాత్యులీనాడు లేరు,
కలహాన కంచు ఢక్కలు నుగ్గునుగ్గు కావించు శ్రీనాధులీనాడు లేరు
పంతాన ప్రభువుచే పల్లకిని ఎత్తించుకొన్న శ్రీనాధులీనాడు లేరు,
వాణి నా రాణి అనుచు సవాలు కొట్టి, మాట నెగ్గించుకొను వీరులీపూట లేరు.
మరి ఎవరున్నారంటే,
పాత్రికేయుల దూషించి పరువు తీసి శిలలు విధ్వంసమొనరించు స్థితికి జారె
తిరిగి ఒక మారు వెనుకకు మరలి జూచి దిద్దుకోవమ్మా బిడ్డల తెలుగుతల్లి.
తెలుగు తల్లికి, మీకూ నమస్కారం .

శ్రీ వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ ( కృష్ణా ) : అధ్యక్షా, పెద్దలు పాలడుగు వెంకట్రావు గారు చాలా ఆవేదనతో మాట్లాడారు. ఇటీవల ఇదే శాసన సభ, శాసన పరిషత్ ప్రాంగణంలో పాలడుగు వెంకట్రావు గారి మీద, జయప్రకాష్ నారాయణ్ గారి మీద దాడులు జరిగాయి. ఆ రోజున ఇటువంటి దాడులు తిరిగి జరుగుతాయని ఒక ఎంపి చెబితే, నిన్న అదే ఎంపి మీద దాడులు జరిగాయి. అంటే మొక్కగా వున్నపుడే మనం త్రుంచకపోతే ఇటువంటి పరిణామాలు వస్తాయని తెలుస్తోంది.

ఈ రోజున ' బండెనక బండి కట్టి, పదహారు బళ్లు కట్టి ఏ బండ్లో పోతావు కొడుకో నైజాము సర్కారోడా ' అని గద్దర్ గారు పాట పాడితే మేము చాలా చైతన్య పూరితులమయ్యాము. మరి అదే ఉద్యమంలో చార్మినార్ కట్టడాన్ని ఎవరూ ముట్టుకోలేదు. అట్లాగే మన శాసన సభను, శాసన పరిషత్‌నూ నైజాం ప్రభువులు కట్టించారన్నారు. వాటిని ఎవరూ ముట్టుకోలేదు. హిమయత్ సాగర్ ప్రాజక్ట్ జోలికి ఎవరూ పోలేదు. హైదరాబాదు సిటీకి పేరు కూడా వారే పెట్టారట. దానిని మార్చేద్దామని ఎవరైనా వెళ్లారా ? ఇది పెద్దలు ఏర్పాటు చేసిన హిస్టరీ. వాటిని మనం గర్వ కారణంగా చూసుకుంటూ వుంటాము. అటువంటి విగ్రహాల జోలికి వెళ్లడమంటే చాలా విచారించదగ్గ విషయం .

పింగళి వెంకయ్య గారు జాతీయ జెండా రూపకర్త. కొందరు చెబుతున్నారు, జీవం లేని విగ్రహాలు కదా, వాటిని మళ్లీ పెట్టుకోవచ్చని. జాతీయ జెండాను రూపొందించిన పింగళి వెంకయ్య గారి విగ్రహాన్ని కూల్చడమంటే – పింగళి వెంకయ్య గారు రూపొందించిన జాతీయ జెండాను మనం పది రూపాయల ఖరీదు కలిగిన ఒక వస్త్రంగా చూస్తామా ? మన ఆత్మాభిమానానికి, ఆత్మ గౌరవానికీ ప్రతీకగా చూసుకుంటాము. ట్యాంక్ బండ్‌మీద వున్న విగ్రహాలను కూడా మన ఆత్మాభిమానానికి, ఆత్మ గౌరవానికీ ప్రతీకగా చూసుకుంటాము. వాటిని రక్షించలేని ప్రభుత్వం ఏ రకంగా అధికారంలో వుంటుంది? దీని మూలంలోకి వెళ్లాలని అంటున్నారు. తప్పనిసరిగా దాని మూలాలలోకి వెళ్లండి.

మ. 1.30

అధ్యక్షా, దీని మూలాలలోకి వెడదాము, నేను కన్‌క్లూజ్ చేస్తాను.

(అంతరాయం)

శ్రీ వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ : అధ్యక్షా, ఈ సమస్య ఉంది, ఈ తెలంగాణాను ఇచ్చేది మేము, తెచ్చేది మేము, చచ్చేది మేము అన్నారు, ఇస్తే ఇచ్చుకోండి, చస్తే చచ్చుకోండి కానీ, అమాయక తెలుగు ప్రజల జీవితాలతో మాత్రం ఆటలాడితే ఇలాంటి పరిస్థితులను...

(అంతరాయం)

SRI TIRUMALA SRINIVASULU (Kurnool) : Sir, I would like to speak for a few seconds. I admire the functioning of the Police in Hyderabad City particularly during the course of the "Million March" which took place yesterday, because they have done a very good exercise and their all out efforts must be appreciated by one and all. Up to 3.00 p.m. everything went correctly and from 4.30 p.m., I don't know what exactly has happened. The officers who are present on banks of Hussain Sagar (Tank Bund) yesterday, can be able to say as to who was exactly involved in the vandalasim that took place. So, none of us can do anything, but to me it looks that some action is to be initiated into the matter. As far as the incident is concerned it is most unfortunate. Who are responsible for it? Are we all not responsible for it? It is not only the Police but we should all complement the Police for what they have done and that there is no failure on the part of the Government.

(MEMBERS CLAPS)

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు : అధ్యక్షా, నిన్న జరిగిన ఈ దురదృష్టకరమైన సంఘటనకు సంబంధించి ప్రభుత్వం తరపున స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత, గౌరవ సభ్యులు ప్రతిపక్ష నాయకులు వీరభద్ర రావు గారు, సిపిఐ నాయకులు శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు, సిపిఎం నుండి శ్రీ చేరుపల్లి సీతారాములు మరియు శ్రీమతి నన్నపనేని రాజకుమారి, సర్వశ్రీ పాలడుగు వెంకట్రావు, రుద్రరాజు పద్మరాజు, కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్, ప్రొఫెసర్ నాగేశ్వర్, రజ్వీ గారు, వై.వి.బి. రాజేంద్రప్రసాద్, శ్రీనివాసులు నాయుడు, శ్రీ షేక్ హుస్సేన్ గారు మాట్లాడి, వారి అభిప్రాయాలను చెప్పారు. వారు మాట్లాడింది ఏదైనా గానీ, ఒక విషయంలో మాత్రం వారంతా ఏకాభిప్రాయానికి వచ్చారు. తెలుగు తేజాలు, తెలుగు రత్నాలు అయినటువంటి మహా కవులు, పెద్దల తాలూకు విగ్రహాలను ధ్వంసం చేయడం, అలాగే పాత్రికేయుల మీద, కొంతమంది నాయకులమీద దాడికి సంబంధించి అంతా విచారం వ్యక్తం చేయడం జరిగింది. దీనికి సంబంధించి ఆ విషయంలో ప్రభుత్వం వారితో ఏకీభవిస్తూ, గట్టిగా ఖండించడం కూడా జరిగింది. అయితే, ఇక్కడ బాధాకరమైన విషయం ఏమిటంటే, ఇది పోలీసుల వైఫల్యం క్రింద, ప్రభుత్వ అసమర్ధత క్రింద సభ్యులు చెప్పడం అనేది చాలా బాధ కలిగించింది. ఎందుకంటే, పోలీసులు గట్టి చర్య తీసుకకోకపోతే, మిలియన్ మార్చ్ అంటే, 10 లక్షల మందితో రాష్ట్ర రాజధాని అయిన మన హైదరాబాదు నగరానికి ముట్టడించటానికి ఒక పెద్ద ప్లాన్ వేయడం జరిగింది. ముందు జాగ్రత్త చర్యగా పోలీసులు అనేకమైన చర్యలు తీసుకోవడం వలన, నగరం చుట్టుప్రక్కల ఉండే దారులను బంధించడం వలన, సుమారు 10, 15 వేల కంటే ఎక్కువ మంది జనం అక్కడకు రాలేకపోయారని, మీరే చెపుతున్నారు, మూడు గంటల వరకూ కూడా పోలీసులు చాలా జాగరూకతతో అప్రమత్తంగా ఉండడం జరిగింది. మూడు గంటల తరువాత ఏమి జరిగిందంటే, వచ్చిన వాళ్ల అందరినీ నేను దుష్టులు, ధూర్తులు అనడం లేదు,

అక్కడకు కొంతమంది అల్లరి మూకలు వచ్చి ఒక్క ఉదుటున బారికేడ్లు అన్నింటిని ధ్వంసం చేస్తూ, అటాక్ చేయడం జరిగింది. పోలీసులు కూడా దానిని నిరోధించడానికి అనేకమైన చర్యలు తీసుకున్నారు. కానీ, అక్కడ పోలీసులు లేరని చాలామంది పదే పదే చెప్పారు కానీ, మా దగ్గర ఉన్న సమాచారం ప్రకారం ఒక రాపిడ్ యాక్షన్ ఫోర్సు కూడా అక్కడే ఉంది. ఇద్దరు డిఐజీలు, నలుగురు ఎస్.పి.లు, దాదాపు 300 మంది సిబ్బంది అంబేద్కర్ విగ్రహం దగ్గర, 6, 7 హోటల్స్ జంక్షన్ల దగ్గర మోహరించి ఉన్నారు. తరువాత అందరూ వచ్చి విగ్రహాలు ధ్వంసం చేస్తూ ఉంటే, పోలీసులు గట్టిగా ప్రతిఘటించడంతో, వారి మీద కూడా తిరుగుబాటు చేశారు. కానీ, పోలీసులు అప్పటికే దాదాపు ...

శ్రీ దాడి వీరభద్ర రావు : సార్, విగ్రహాలను ధ్వంసం చేస్తున్నప్పుడు ప్రతిఘటించినటువంటి పోలీసు అధికారుల పేర్లను చెబుతారా?

శ్రీ శత్రుచర్ల విజయరామ రాజు : చెపుతామండి, అక్కడ పోలీసులు కూడా 44 టియర్ గ్యాసు షెల్స్‌ను ప్రయోగించారు. అలాగే లాఠీ చార్జీ కూడా ట్యాంకుబండు మీద చేయడం జరిగింది....

(అంతరాయం)

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ : మాకు కొంచెం అనుమానంగా ఉంది.

శ్రీ శత్రుచర్ల విజయరామ రాజు : నేను చెప్పేలోపల ఆగకపోతే ఎలా? అనుమానం పెనుభూతం, దానికి మనం ఏమీ చేయలేము. ఇక చివరకు ఫైరింగ్ చేయడం కానీ ఏమీ చేయలేదు. ఎందుకంటే, మనది కమ్యూనిస్ట్ దేశం కాదు, చైనా లాంటి దేశం కాదు. మనది ప్రజాస్వామ్య దేశం. ఇక్కడ ఉన్న ప్రభుత్వానికి ప్రజాస్వామ్య వ్యవస్థ మీద నమ్మకంతోనే నిన్న సంయమనం పాటించడం జరిగింది. కానీ అక్కడ ఫైరింగ్ చేస్తే, టోటల్ సిటీ అంతా అల్లర్లు వ్యాపించి ఉండేవి. తరువాత, నాగేశ్వర్ గారు ప్రభుత్వం అనుమతించవచ్చు కదా అన్నారు, కానీ అనుమతి ఇవ్వడానికి గతంలో హైకోర్టు అనుమతి ఇవ్వలేదు. కానీ ఫైరింగ్‌కు కనుక అనుమతించినట్లయితే, ఇప్పుడు సుమారు 15 వేల మందిదాకా వచ్చారు, అదే 10 లక్షల మంది వచ్చినట్లయితే, ఇంకేమైనా ఉందా? కాబట్టి ఇవన్నీ ముందు జాగ్రత్త చర్యగానే తీసుకోవడం జరిగింది. ఈ విషయంలో పోలీసులను మనం తప్పకుండా అనుమతించాలి. చరబండ రాజు గారని, ఆయన ఒక కవి, తెలంగాణాకు చెందిన వ్యక్తి. ఆయన పోలీసుల మీద ఒక గేయం కూడా వ్రాశారు, 'పొట్టకూటికి నీవు పోలీసువైనావు, మా వాడివేనోయ్, మాలోనివాడివే ' అని వ్రాయడం జరిగింది. అందుచేత మనం పోలీసులను కూడా వేరుగా చూడకూడదు, వాళ్లు మనలోని వాళ్ళే. మనకు సోదరులున్నారు,...

శ్రీ వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ : అధ్యక్షా, విప్లవ కవులను కూడా ప్రభుత్వం హైజాక్ చేస్తోంది.

శ్రీ శత్రుచర్ల విజయరామ రాజు : ఆయన వ్రాశారు, మీరు ఇంతకు ముందు పాట పాడారు కదా, అలాగే ఆయన గేయం వ్రాశారు.

డా. కె. నాగేశ్వర్ ః అనుమతించని కార్యక్రమానికి అధికార పార్టీ ఎం.పి.లు ఎందుకు వెళ్ళారు అధ్యక్షా? ప్రభుత్వం అనుమతించని కార్యక్రమంలో...

శ్రీ శత్రుచర్ల విజయరామ రాజు ః అనుమతించని కార్యక్రమానికి వాళ్లు వెళ్ళారు కాబట్టే, అనుభవించారు...

(అంతరాయం)

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు ః అధ్యక్షా, చైనా దాకా అవసరం లేదు, కోపం వస్తే, ముదిగొండలో కాల్చారు, అప్పుడు ఏడుగురు చనిపోయారు.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి ః కాకరాపల్లిలో కూడా కాల్చారు అధ్యక్షా...

MR. CHAIRMAN : Don’t deviate.

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు ః దయచేసి వినండి, కాకరాపల్లిలో పోలీసులు not open fire, only rubber bullets కు వాళ్లు అలా అయ్యారు.

(అంతరాయం)

శ్రీ జి. తిప్పేస్వామి (అనంతపూర్) ః ఇప్పుడు మంత్రిగారు మాట్లాడుతున్నప్పుడు మీరంతా ఎందుకు మాట్లాడుతున్నారు?

(అంతరాయం)

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు ః అధ్యక్షా, లీడర్ ఆఫ్ అపోజిషన్ గారు అక్కడ ఉన్న పోలీసు అధికారుల పేర్లు చెప్పమన్నారు, ఏసిపి చక్రపాణి గారు, ఇన్‌స్పెక్టర్ సుధాకరు గారు మరియు వారి సిబ్బంది విగ్రహాల విధ్వంసాన్ని అడ్డుకున్నారు. వాళ్లు ఆ విగ్రహాల విధ్వంసాన్ని అడ్డుకుంటేనే అప్పుడు ఆ జీపును కాల్చడం మొదలైనవి చేశారు.

మ.1.40

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా ! పోలీసులు ఎవరైతే అక్కడ ఉన్నారో వాళ్ళ పేర్లు చెప్పారు. ఈ విధ్వంసకాండ జరిగేటప్పుడు అక్కడున్న పోలీసులు దానిని ఆపడంలో విఫలమయ్యారు కాబట్టి వాళ్ళ మీద చర్యలు తీసుకుంటారా? రెండవది, ఆ రోజు ఉదయం ఈ సంఘటనలో పార్టిసిపేట్ చేస్తారేమోనని చాలామంది ఎం.ఎల్.ఏలను, ఎం.పిలను అరెస్ట్ చేశారు. కానీ ఇద్దరు పార్లమెంట్ సభ్యులను మాత్రం డిసిపి స్వయంగా అకెంపెనీ చేసి ట్యాంక్‌బండ్ వద్దకు ఎందుకు తీసుకెళ్ళారు? వాళ్ళని మాత్రమే ఎందుకు స్పెషల్‌గా తీసుకెళ్ళాల్సిన అవసరం వచ్చిందని అడుగుతున్నాను.

(అంతరాయం)

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు : సార్ ! ఎవరూ తీసుకెళ్ళలేదు. వాళ్ళమానాన వాళ్ళు వచ్చారు. వాళ్ళకు అక్కడ ఇబ్బంది జరిగినపుడు చాలా ప్రొటెక్ట్ చేసి, హోం మినిస్టర్ ప్రొటెక్షన్ ఇచ్చి వాళ్ళను అక్కడి నుంచి బయటకు తీసుకెళ్ళడం జరిగింది.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు : ఆ ఎం.పిలు అక్కడికి వెళ్ళడానికి ఇది అనాథరైజ్డ్ ప్రోగ్రాం. రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వనటువంటి కార్యక్రమం. అటువంటి కార్యక్రమానికి ఎవరు వెళ్తారో ఊహించి మరీ అరెస్ట్ చేసినటువంటి పోలీసులు వీళ్ళిద్దరికీ మాత్రం అనుమతిచ్చి, ప్రొటెక్షన్ ఇచ్చి డిసిపి స్థాయి అధికారులు దగ్గర ఉండి తీసుకెళ్ళాల్సిన అవసరం ఏం వచ్చిందని అడుగుతున్నాను. ఆ అధికారులపై చర్య తీసుకుంటారా?

(అంతరాయం)

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు : ప్రభుత్వం ఈ సంఘటన జరిగిన తరువాత ఇప్పటివరకు 66 మందిని అరెస్ట్ చేసి, 18 మందిపై కేసులను నమోదు చేయడం జరిగింది. ఏ ఒక్క దోషిని కూడ విడిచిపెట్టే ప్రసక్తే లేదు.

(ట్రెజరీ బెంచెస్ నుండి చప్పట్లు)

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు : ఎవరైతే ఈ దుశ్చర్యలకు పాల్పడ్డారో వాళ్ళందరనీ కూడా ప్రభుత్వం శిక్షించడం జరుగుతుందని మనవి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

MR. CHAIRMAN: Now Item No.II. All the papers are deemed to have been laid on the Table of the House.

**PAPERS LAID**: -

A copy of the Andhra Pradesh Right to Children to Free and Compulsory Education Rules, 2010 issued in G.O.Ms. No.20, School Education (P.E. Prog.1) Department, Dated 03-03-2011, as required under Sub Section (4) of Section 38 of the Education Act, 2009.

Now, appeal from the House.

# విజ్ఞప్తి

------

మన భాషా, సంస్కృతి, సాహిత్యం, సాంప్రదాయములు మన జాతి మనుగడకు ముఖ్యం.

తెలుగు వెలుగుల విగ్రహాల విధ్వంసం విచారకరము, బాధాకరము.

వారు మన తెలుగు వెలుగులు. ఒక ప్రాంతానికి, మతానికి, కులానికి, వర్గానికి చెందిన వారు కారు. వారు దేశ జాతికి చెందిన సంపద. ఈ విగ్రహాల విధ్వంసాన్ని, ఆర్థిక నష్టాన్ని మరియు నాయకులపై, అధికారులపై, మీడియా వారిపై జరిగిన దాడిని ఈ సభ ఏకగ్రీవంగా ఖండిస్తున్నది. మరియు తప్పు చేసిన వారిని శిక్షించాలి.

ఈ క్లిష్ట సమయంలో అందరూ సంయమనం పాటించాలి.

ఆ విగ్రహాలను పునఃప్రతిష్ఠించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరడమైనది.

With the consent of the House, I adjourn the House to meet again at 10.00 a.m. on Monday the 21st March, 2011.

(The House then adjourned at 1.44 p.m. to meet again at 10.00 a.m. on Monday the 21st March, 2011)